ఆదివారము

Reg. No. M. 4479

ఆంధ్రపత్రిక

విడిపత్రికఅణా

Founder: K. NAGESWARA RAO.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 1 * ANDHRA PATRIKA, MADRAS, SUNDAY, 11-10-42 * No. 19

సింధుప్రధానిని గవర్నరు డిస్మిసు చేసెను

స్టాలిన్ క్రొత్తఉత్తరువు

—(:)—

సైనికాధికారులకు స్వాతంత్ర్యం

కమిసార్లు అధికారమునకు లోబడియుండరు

స్టాలిను సర్వసేనాని

మాస్కో, అక్టోబరు 10:—

రషియాప్రభుత్వ ప్రకటన:—

"రషియాలో వెనుక ప్రజావిప్లవము బయలు దేరినపుడు, ప్రజాసైన్యములో సైనికాధికారులుగా పనిచేయువారికి ఏమియు తెలియకపోవుటవల్ల వారికి రాజకీయశిక్షణ యిచ్చి యుద్ధనైపుణిని అలవరుచుటకు గాను కొంతమంది యుద్ధనిపుణులను స్టాలిను నియమించెను. వారికి కమిసార్లు అని పేరు. వారే సైనికాధికారులను నియమించుచుండిరి. కాని విప్లవానంతరము, సోవియట్లు ప్రభుత్వ మేర్పడినతర్వాత విద్యావంతులు నునిపుణులు నుఅగు సైనికాధికారులను కావలసినంతమంది లభించుచుండిరి. వారి గొప్పతనము నేర్పు జర్మనీతో జరుగుచున్న మహాయుద్ధములో బాగుగా విదితమైనది. కమిసార్లు పైనఉండి పాఠికి పాఠములు చెప్పుచుండవలసినపని లేదు. అదికాక కమిసార్లు చాలామంది సైనికాధికారులుగా నియమితులైరి. కనుక కమిసారు పదవులకు ఆవశ్యకత బొత్తిగా లేదు. కనుక ఆ పదవులు రద్దగుచున్నవి.

ఇకనుండి ఈ క్రింది ఉత్తరువులు అమలు జరుగును:—(1) రషియను సైన్యములైన అధికారము అచ్చుగా రషియను సైనికాధికారవర్గము చేతిలో నుండును. సైనికులకు యుద్ధశిక్షణ యిచ్చుటకు గాని రాజకీయములను బోధించుటకు గాని, బాధ్యత ఈ సైనికాధికారవర్గమునకే గాని, కమిసార్లకు ఉండదు.

(2) సైన్యంలో కమిసారుపదవులు రద్దగుచున్నవి.

(3) సైనికులకు రాజకీయప్రబోధము గావించు పని సైనికాధికారవర్గము సహాయ సైనికాధికారులకు ఒప్పగించును.

(4) సైన్యములలో కమిసార్లుగా నున్నవారు వీలైనంతవరకు సైనికాధికార పదవులకు నియమింపబడుదురు.

(5) సైన్యములలో రాజకీయ ప్రచారభారమువహించు సహాయ సైనికాధికారులకు సైనికాధికారులకుండు చిహ్నములు నొసగెదరు.

స్టాలిన్ సర్వసేనాని

సైన్యములో కమిసారు పదవులు తొలగినను స్టాలినే ఇప్పటివలె సర్వసేనానిగా నుండును."

లండనులో విమానదాడి హెచ్చరిక

లండను, అక్టోబరు 10:—

శనివారంనాడు లండనునగరంలో విమానదాడి హెచ్చరిక నాదములు చేయబడెను. కాని, త్వరలోనే శత్రువిమానములు వెడలిపోయినట్లుగా భద్రనాదములుకూడా చేయబడెను.

బ్రిటిషు క్రూయిజరు నష్టం

లండను, అక్టోబరు 9:—

కమెంట్రీ అను బ్రిటిషు క్రూయిజరు మునిగినట్లు బ్రిటిషు నౌకాదళశాఖవారు ప్రకటించిరి.

స్టాలిన్గ్రాడునగరములో రషియనుల పరాక్రమం

అనేక శత్రుదాడులు నిలువరింపబడినవి

డాన్ తీరమున రషియను విజృంభణమువల్ల శత్రువుకు విస్మయము

మాస్కో, అక్టోబరు 10:—

స్టాలిన్గ్రాడు రంగంలో పడమరగా డాన్ తీరము వంకకు పోవుచున్న అనేక రషియనుసేనలను చూడ శత్రువుకు విస్మయము కలిగినది. ఎట్లయినను వాటి పురోగమనమును ఆపుటకుగాను పెద్దసైన్యమును గొప్ప విమాన సముదాయముతో పంపెను. స్టాలిన్గ్రాడు నగరములో ఉత్తరభాగమున శత్రుదాడు లనేకము మళ్లింపబడెను.

స్టాలిన్గ్రాడు రంగం

మాస్కో, అక్టోబరు 10:—

స్టాలిన్గ్రాడున కుత్తరమున కొంతమారమున నున్న డాన్‌నదిని దాటి కొన్ని రషియనుసేనలు నదియొక్క పడమటి తీరమును చేరుకొన్నవి. మరికొన్ని రషియను సేనలు డాన్‌నదిని దాటుటకుగాను వచ్చుచున్నవి. ఇచ్చట ఇంత పెద్దసైన్యము వచ్చునని అనుకొనని శత్రువుకు ఆశ్చర్యము జనించెను. వాల్గానది నుండి డాన్‌నదివరకు చనుదెంచిన రషియను లింతవరకు ఆ దారిలో తాము జయించిన స్థలములలో తమబలమును వృద్ధిచేసికొనుచున్నారు.

డాన్ తీరమున శత్రురక్షణలు వరుసగా భగ్నమగుచున్నవి. శత్రువు సలుపు తిరుగుదాడు లొక్కటి యైనను ఫలవంతమగుట లేదు. క్రొత్తసేనలను, విమానములను అతడు తెచ్చుచున్నాడు.

నగరమునకు దక్షిణమున

స్టాలిన్గ్రాడుకు దక్షిణమున యుద్ధము మరల మిమ్మరముగ ప్రారంభమైనది.



నగరములో

నగరములో ఉత్తరభాగమున కార్మికులు నివసించు ప్రదేశములో ఒకచోట జర్మను విమాన తండములు వేయు బాంబుల పరంపరలవల్ల రషియనులు కొంతవెనుకకు తగ్గవలసి వచ్చెనని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు. ఈ ప్రదేశముండాల్గానదీతీరమును చేరుకొనుటకు జర్మనులు చేసిన రెండు ముఖ్య ప్రయత్నములు వ్యర్థమైనవి. రెండు పిరంగులను పట్టుకొనుటకు పెనగులాడు నపుడు 400 మంది జర్మనులు మరణించిరి. ఐనను వారివత్తిడి ఏమాత్రము తగ్గినదనుటకు వీలులేదు. విజయోత్సాహంతో వారు చావునకైన తెగించి మొండిపట్టుదలతో యుద్ధము చేయుచున్నారు. ఉభయపక్షముల ఫిరంగులతో దిక్కులుమారుమ్రోగెను. నాలుగుపక్కల చుట్టివేయబడిన ఒక రషియను సైనికదళము శత్రుసైనిక వలయమును భేదించి సులువలికి వచ్చెను.

కాకససురంగం

మాస్కో, అక్టోబరు 10:—

కాకససు తూర్పు భాగమున గ్రాజ్నీ పెట్రోలు గనులకు పడమర శత్రువుకు నిరోధ మేర్పడిన దని చెప్పవచ్చును.

కాకససు పడమటి భాగమున నవరాసిస్కుకు సైరుతిగా నల్లసముద్రతీరమున నున్న టుయెప్సేరేవును చేరుకొనుటకు శత్రువు పడుచున్న పాట్లు ఎక్కువగా ఫలించినట్లు కనబడదు. కొద్దిగా ముందుకు వచ్చి శత్రువు ఒక బస్తీలో ప్రవేశించెను. కాని అచ్చట రషియను లతనిని నిలిపివేయుటకై చాలా పట్టుదలతో పోరుచున్నారు. నవరాసిస్కుకు ఆగ్నేయమున రషియనులు ప్రతిగమనము సాగించిరి. నవరాసిస్కుకు ఈశాన్యమున ఒక రుమేనియను సైనిక డివిజను చెల్లాచెదరైనది.

ఇతరరంగములు

మాస్కో, అక్టోబరు 10:—

మాస్కో రంగంలో ఒకచోట హఠాత్తుగా యుద్ధము రగులుకొన్నది. రషియనులు అడుగు నొకకు పెట్టుటలేదు.

లెనిన్‌గ్రాడు రంగంలో శత్రువు పట్టుకొనిన కొండు గ్రామములను తిరిగి సంపాదించుటకుగాను రషియనులు తిరుగుదాడి సలిపి పెక్కుమంది శత్రుసైనికులను సంహరించిరి.

ఈజిప్టు యుద్ధము

కొలది విమాన దాడులు

కెయిరో, అక్టోబరు 10:—

బ్రిటిషు ప్రకటన:—

"భూమి మీద పోరాటము జరుగలేదు. శత్రు విమానాశ్రయములపై జరిపిన దాడులలో కొన్ని శత్రు విమానములు ధ్వంసమైనవి. విమాన పోరాటములో 10 జర్మను ఫైటరువిమానములు కూలెను. జర్మనులకు మందుగుండు సామగ్రి కొనిపోవు రైలు ప్రేలిపోయినది. లెన్ ఘాజీలో శత్రువులకు బెబ్బలు తగిలెను."

ఇండియాప్రభుత్వ చట్టంక్రింద చర్య

బిరుదముల విసర్జన పర్యవసానము

నూతన మంత్రివర్గ మేర్పరుప సర్ గులాంహుస్సేనుకు ఆహ్వానం

కరాచి, అక్టోబరు 10:—

నేటిదినం ఈ క్రింది ప్రభుత్వప్రకటన గావింపబడినది:—

సింధుప్రధాని అల్లాబక్సుగారు తమ బిరుదములను విసర్జించుట గూర్చియు, ఇందులకు కారణములు తెలుపుచు గావించిన ప్రకటనగూర్చియు సింధుగవర్నరుగారు అల్లాబక్సుగారితో సంభాషణలు జరిపిరి. ఈ సంభాషణల ఫలితముగ తన విశ్వాసమును అల్లాబక్సుగారు కోల్పోయిరనియు, అందుచే ఇకమీద ఉద్యోగమునం దుండుటకు వీలు లేదనియు గవర్నరుగారు అల్లాబక్సుగారికి తెలుపక తప్పనిదికాదు.

ఇండియా ప్రభుత్వ చట్టంక్రింద చర్య

ఇండియా ప్రభుత్వచట్టం 51 వ సెక్షను క్రింద గవర్నరుగారు చర్యతీసికొనునని తెలియుచున్నది. ఈ సెక్షను ఈ క్రిందివిధమున నున్నది:—మంత్రులను గవర్నరు నేర్పరిచి నియమించును. వారు రాజభక్తి ప్రమాణము గావించి గవర్నరు కౌన్సిలు సభ్యులుగనుండెదరు. గవర్నరు ఇష్టపడినంతకాలము వీరు అధికారపదవులం దుండెదరు."

ఇతరమంత్రులుకూడ రాజీనామా ఇచ్చెదరు

తన ఉద్యోగమునకు రాజీనామా ఇవ్వవలెనను సూచనను అల్లాబక్సుగారు అంగీకరించలేదనియు, అందువల్ల వీరు ఉద్యోగమునండి తొలగింపబడెదరనియు తెలియుచున్నది. ఇతరమంత్రులు వీరు ఎలాహిబక్సు, రాయిసాహేబు గోకులదాస్, నిచలదాస్ వజీ రాజీనాగ్లుకూడ తమ పదవులకు రాజీనామా యొసగుచున్నట్లు తెలియుచున్నది. అయిదవమంత్రి పీర్ జాడ అబ్దుసతారుగారు ప్రస్తుతము సుక్కూరులో వున్నారు.

సర్ గులాంహుస్సేనుకు ఆహ్వానము

కరాచి, అక్టోబరు 10:—

నేటిదినం ఉదయం గవర్నరుగారు సర్ గులాంహుస్సేను హిదయతుల్లాగారిని ఆహ్వానించి నూతనమంత్రివర్గము నేర్పరుపవలెననికోరిరి. కొయలిషనుమంత్రివర్గము నేర్పరుప సర్ గులాం హుసేనుగారు అంగీకరించిరి. ఈవిషయమై చర్చించుటకు వెంటనే కరాచికి రావలయునని సింధురాష్ట్రం ముస్లింలీగ్ కార్యదర్శి యూసఫుహారూను గారు లీగ్‌సభ్యుల కందరికి తంతివ్వారా ఆహ్వానములు పంపిరి. సర్ గులాంహుసేను గారు ఏపక్షమునకు చేరినవారు కారు.

చీనాలో బ్రిటిషు హక్కులు

వదలుకొనుటగూర్చి ప్రభుత్వ ప్రకటన

లండను, అక్టోబరు 10:—

చీనాదేశప్రముఖులకు నిదర్శనంగా బ్రిటిషువారికి ఆలోలో ప్రత్యేకాధికారాలు హక్కులను వదలుకొనుచు ఒక సంధిచేసుకొన నిశ్చయించినట్లు ప్రభుత్వంవారు ప్రకటించిరి. నేడు వెలువడిన ఆప్రకటన యిట్లు గలదు:—

"1939 జనవరి 14, 1940 జులయి 18, 1941 జూను 11 తేదీలందు బ్రిటిషుప్రభుత్వంవారు గావించిన ప్రకటనలలో దూరప్రాచ్యము నందు యుద్ధం ముగిసినపిదప తమదేశీయులు చీనాలో అనుభవించుచున్న ప్రత్యేకరాజ్యం హక్కులు సౌకర్యాలు వదలుకొనుటను గూర్చి చీనాప్రభుత్వంతో ఆలోచిస్తామని ప్రకటించియుంటిరి.

అమెరికా సంయుక్త రాష్ట్రములు ప్రభుత్వంతోగూడ బ్రిటిషుప్రభుత్వంవారు ఆలోచించిరి. వారును అట్టిప్రకటన గావించిరి.

చీనా మిత్రులతో సఖ్యత ఐకమత్యము ప్రస్ఫుటమగుటకై యీవిషయమున వెంటనే తీర్మానించుకొనుటకు బ్రిటిషు ప్రభుత్వంవారు పూనుకొని నిశ్చయించిరి. అందుచే, విదేశాంగ మంత్రి లండనులోనున్న చీనా ప్రభుత్వ ప్రతినిధికి 9 వ తేదీన తెలియజేసెను. తమ దేశీయుల హక్కులను వెంటనే వదలుకొనుచు, అందుకు సంబంధించిన సమస్యలన్ని పరిష్కరించుటకు ఒక చిన్న చట్టమును దాఖలుచేసి, చీనా ప్రభుత్వంతో స్వస్వంటనే సంప్రదింపదలచినట్లు తెలిపిరి.

ఇదేవలనే బ్రిటిషు ప్రభుత్వంవారు అమెరికా ప్రభుత్వంతో యీ విషయమై ఆలోచించిరి. వారును యిదేప్రకారం! అంగీకరించిరి. ఈ విషయమున ఒక రుమేనియను సైనిక డివిజను చెల్లాచెదరైనది.

ఇతరరంగములు

మాస్కో, అక్టోబరు 10:—

మాస్కో రంగంలో ఒకచోట హఠాత్తుగా యుద్ధము రగులుకొన్నది. రషియనులు అడుగు నొకకు పెట్టుటలేదు.

లెనిన్‌గ్రాడు రంగంలో శత్రువు పట్టుకొనిన కొండు గ్రామములను తిరిగి సంపాదించుటకుగాను రషియనులు తిరుగుదాడి సలిపి పెక్కుమంది శత్రుసైనికులను సంహరించిరి.

ఈజిప్టు యుద్ధము

కొలది విమాన దాడులు

కెయిరో, అక్టోబరు 10:—

బ్రిటిషు ప్రకటన:—

"భూమి మీద పోరాటము జరుగలేదు. శత్రు విమానాశ్రయములపై జరిపిన దాడులలో కొన్ని శత్రు విమానములు ధ్వంసమైనవి. విమాన పోరాటములో 10 జర్మను ఫైటరువిమానములు కూలెను. జర్మనులకు మందుగుండు సామగ్రి కొనిపోవు రైలు ప్రేలిపోయినది. లెన్ ఘాజీలో శత్రువులకు బెబ్బలు తగిలెను."

పసిఫిక్ ప్రాంతము

జపాను క్రొత్త యుద్ధరంగం ఏర్పడునా?

న్యూగినీలో మిత్రమండలి సేనల పురోగమనం

వాషింగ్టన్, అక్టోబరు 10:—

పసిఫిక్ మహాసముద్ర ఉత్తర భాగంలో అల్యూషియనుదీవులకూటమిలో జపాను వారి ఆక్రమణములోనున్న దీవులపై అమెరికను విమానదాడులు నిరంతరముగా సాగుచున్నవి. పసిఫిక్ మహాసముద్ర దక్షిణభాగంలో సాలమన్ దీవుల కూటమిలో ఒకటి

యగు బేగెన్‌విల్లీ దగ్గర, యుద్ధనావల రక్షణగల జపాను సప్లయినౌకలముతా ధ్వంసమయినది. అల్యూషియన్ సాలమన్ దీవులలో నేనకు మహాయుద్ధము పంపుచు జపాను పసిఫిక్ ప్రాంతంలో క్రొత్తకోట యుద్ధము ప్రారంభింపవచ్చును, కాని మిడ్వేద్వీప

WANTED

WANTED 250 CANDIDATES FOR Railway Services as Station Masters, Guards, Signallers, Ticket-collectors. Free quarter. Railway fare paid. Scholarship Rs. 80. Apply with 0-1-6 to Director, All-India Railway Commercial & Telegraph School, Daryaganj, Delhi.

గాలియాత గ్రంథకర్తగారి

యోగచూర్ణము

(బలవర్ధక ఆహారము)

నేను గాలిలో యీదుటను అభ్యసించుకాలములో ఒక్కొక్కప్పుడు పాలు, పెరుగు, వెన్న, మీగడ, నెయ్యి మొదలగు పోషకపదార్థములు దొరకక పోవుచుండేవి. అట్టితరి గలుగు బాధను నివారించుటకై ఆయుర్వేద, ప్రకృతి, యోగశాస్త్రాను సారముగా నొక చూర్ణమును తయారుచేసి వాడుకొనుచుంటిని. ఇందులవలన పైపాలు వగైరా పదార్థములు తగ్గినను బాధ లేకుండెను. దేహము చల్లగా నుండుచుండెను. అత్యధికపోషక పదార్థములను అతిస్వల్ప ప్రమాణములో ఇమిడ్చిన ఒక ఆహారవిశేషము. ఇది మందు గాదు. మంచి జీర్ణశక్తిగలవారు నాల్గురోజులు పూటకు ఆరౌన్సులు చొప్పున నాలుగు తులములు దినిని పుచ్చుకొనుచో ఆకలి మందగించిపోవును. దీనినిబట్టియే దీని పోషకత్వమును తెలుసుకొనవచ్చును. పప్పు, పెరుగు, నెయ్యి, గడ్డకూరలు, పాయసము, హల్వా, లడ్డు, మైసూరుపాకు, జిలేబి, మినపసున్ని వగైరాలను విశేషముగా వాడినచో గురుత్వము చేయుటలేదా? ఈ యోగచూర్ణము సేవించుటచే అత్యుష్ణమువల్ల కలిగిన అజీర్ణము, మలబద్ధకము, గుండె బలహీనత, వగైరాలు నయమగును. అతిమూత్రము, మధుమేహము, మేహవాతము, (రక్తపుపోటు) శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, గనేరియా, పుట్టుకోరకము, నరముల బలహీనత, చికిత్కపోవుట, ఋతురక్తము జారికొనుచుండుట, అధికముగా అగుట, ఋతుకాలపునొప్పి, తెలుపు, యెరుపు కుసుమవ్యాధి, మొదలగు స్త్రీవ్యాధులు నివర్తించును. సమస్త మేహవ్యాధులలోను, పిత్తవ్యాధులలోను అద్భుతముగా పనిచేయును. ఉష్ణతత్వముగలవారికి సంజీవి. బలము, కాంతి, వీర్యవృద్ధి ఇత్యాదులు లభించును. 40 రోజులకు 10 తులములు రు. 2-8-0, పోస్టేజి 7 అణాలు.

లండన్ మిషన్ స్కూల్ హెడ్మాస్టర్ కె. రత్నంపాలుగారు, మొళిగపల్లి కొట్టాల, మద్దికెరపోస్టు, పత్తికొండ తాలూకావారు ఇట్లు వ్రాయుచున్నారు:—

మార్గామములో ఒకనికి పలువిధములైన కాయలా లుండెను. మీ యోగచూర్ణము వాడుటచే అన్నియు తగ్గిపోయెను.

—కె. రత్నంపాలు.

గాలియాత సర్ రాధాకృష్ణన్ ప్రభృతులు కొనియాడిన గ్రంథరాజము. వెల రు. 1, పోస్టేజి 4 అణాలు.

శేషభట్టర్ వీరరాఘవాచార్యులు, యోగమఠము, ఇలింద్రవారివీధి, బంగోలు.

ఆంధ్రదేశ చరిత్ర

రచనావిధానం గూర్చి ఆంధ్రమహాసభ ఉపసంఘం నిర్ణయములు

బెజవాడ, అక్టోబరు 8:—

ఆంధ్రదేశచరిత్ర వ్రాయుటకు ఏర్పాటు చేయబడిన ఉపసంఘమువారు శ్రీ ప్రాత నరసింహము పంతులుగారి అధ్యక్షతక్రింద 4 వ తేదిన బెజవాడ ఆంధ్రమహాసభా కార్యాలయమున సమావేశమైరి.

డాక్టరు మారేమండ రామారావు శ్రీ భావరాజు వెంకటకృష్ణారావు గార్లు తయారుచేసిన ప్రణాళికలను ఆమూలాగ్రముగా చర్చించిరి. ఏయే కాలము నాటి చరిత్ర, ఎవరు వ్రాయవలెనను అంశము చాలవరకు నిర్ణీతమయ్యెను. గ్రంథము రెండు సంపుటములుగ నుండవలెననియు, డెమీ క్వార్టో సైజున సుమారు మొత్తము 500 పేజీలు ఉండవలెననియు, మ్యాపులు, బొమ్మలు విరివిగ నుండవలెననియు, కేవలము రాజకీయచరిత్రయేగాక, విజ్ఞానమునకు, సంస్కృతికి ప్రాముఖ్యము ఈయబడవలెననియు, పరిపాలనవిధానములు, సంస్థలు, సాంఘిక జీవనము, మతము, వాఙ్మయము, నిర్మాణములు, కళలు, ఇత్యాది విషయములనుగూర్చి ముఖ్యముగ వ్రాయవలెననియు, మొదట తెనుగున చరిత్రవ్రాసి ఆ పిమ్మట దానిని ఇంగ్లీషులోనికి తర్జుమాచేసి రెండు భాషలలోను ప్రచురింపవలె ననియు నిర్ధారణ చేయబడెను.

శ్రీ భావరాజు వెంకట కృష్ణారావుగారు, మామిడిపూడి వెంకటరంగయ్యగారు, డాక్టరు మారేమండ రామారావుగారు, డాక్టరు పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు, డాక్టరు నేలటూరు వెంకట రమణయ్యగారు, తేకుమళ్ల రామచంద్రరావుగారు, సి. ఆర్. కృష్ణమాచార్యులుగారు, మల్లంపల్లి సోమశేఖరశర్మగారు, కురుగంటి సీతారామయ్యగారు, ప్రాత నరసింహంగారు, రాళ్లబండి సుబ్బారావుగారు, సీరు మూరి హనుమంతరావుగారు, సురవరం ప్రతాపరెడ్డిగారు మొదలగువారు చరిత్రలో వివిధభాగములను వ్రాయ కోరబడిరి.

ఉచితము

"పెరల్ బ్యూటీ"

ప్రపంచములో 8 వ వింత

అనవసరమైన వెంట్రుకలను శాశ్వతముగా పోగొట్టుకొనుటకు మూసిసలైన మందు "పెరల్ బ్యూటీ" వాడండి. అది పని చేయునిచో ఖరీదు వాపసు. పెరల్ బ్యూటీ కొన్న ప్రతివారికి రు 1/8/- విలువగల, న్యూగోల్డు ఫ్యాన్సీగాజులు ఒకజత పంపబడును. వెల బుడ్డి 1-టికి రు 2/- మూడు బుడ్లు రు 5/- పోస్టేజి ఉచితము.

BRAHMAPUTRA AUSHADHALAYA, Halka No. 34, Lahore. (A. P. M.)

ముద్దులొలుకు ముఖారవిందము

మీరు యెన్నడును బడయజాలని గొప్ప ఆస్తి ముద్దులొలుకు ముఖారవిందము.

వేపనూనెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే నిసలైన సబ్బు. వేపనూనె చర్మమునకు అమూల్యమైన తైలమని చర్మ నిపుణుల ఉద్దేశము.

ప్రతిరోజు మార్గోసబ్బును వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసనల్

కలకత్తా కెమికల్

MARGO SOAP CONTAINING ACTIVE INGREDIENTS OF NEEM TOILET & MEDICINAL

చైనాస్వాతంత్ర్యదినము

చియాంగు కైషేకుకు రూజువెల్టు సందేశము

విల్కీ అమెరికా ప్రయాణం

లండను, అక్టోబరు 10:—

వెండెలువిల్కీ గారు చంకింగు నగరము నుండి అమెరికా సంయుక్తరాష్ట్రములకు బయలుదేరి వెళ్లెను.

నేడు చైనాస్వాతంత్ర్యదినము, చైనా జాతీయప్రభుత్వమునకు అమెరికాప్రెసిడెంటు రూజువెల్టు తన సందేశమును పంపెను. మానవస్వాతంత్ర్యముకొరకై చైనా పోరాడుచున్నదని నూర్పలు చియాంగుకైషేకు చైనాప్రజలకు తన సందేశమును ప్రకంటి చెలు.

లండనులోనున్న చైనారాయబారి యగు వెల్లింగుటను కూగారు చైనాప్రభుత్వమునకు కొన్ని వ్యవహారవిషయములను నివేదించుటకై చంకింగునకు వచ్చుచున్నారు.

విమానఘ్న ఫిరంగులు కలకత్తాలో సాధకం

నిజమైనమందుగుండ్లు కాల్చబడును

కలకత్తా, అక్టోబరు 10:—

కలకత్తా దక్షిణభాగంలో అక్టోబరు 13 తేదిని ఉదయం 10 గంll మొదలు 11-30 గంll వరకు విమానఘ్నఫిరంగులు అసలైన మందుగుండ్లనే కాల్చును. సైనికుల సాధనకొరకై కాల్చబడును. ఆప్రాంతంలో నివసించే జనులెవ్వరును ఆసమయంలో ఇంట్లలోనుంచి బయటకు రాకూడదని పోలీసు కమిషనరు కరపత్రమును పంచిపెట్టి ప్రకటన చేసెను.

మదరాసు రక్షణవిధానం

మదరాసు, అక్టోబరు 11:—

మదరాసు కలెక్టరు డబ్ల్యు. ఎ. మారిసుగారు శనివారం సాయంకాలం ఉపన్యసించుచు మదరాసు రక్షణవిధానం పూర్తియై చాలకట్టుదిట్టములు చేయబడినవి. యీసారి శత్రువాడి వచ్చిన నగరం విడచిపోవుట జరుగదు. ప్రభుత్వంవారు యిక్కడనే ఉండవలెనని చెప్పిరి. నగరరక్షణ విషయంలో ప్రభుత్వంవారి ప్రాతవిధానం మారిందనియు, ఏప్రిలులో నగరవాసులందరు వెడలిపోయినచో ఆశ్రయాలిచ్చుటకు మకాములు నిర్మించిరి. కాని యిపుడు వెడలిపో నవసరం లేకుండా రక్షణచేయుచున్నారు. అప్పటికి నగరం విడచిపోదలచిన పిరికివారుంటే, వారికొరకు పడమటను ఒక రోడుపై స్త్రీలు, బిడ్డలు మకాం చేయుటకు శిబిరాలు ఏర్పాటు చేసెద రనియు తెలిపిరి.

మదరాసులోనే మూడు పెద్ద రెస్టు సెంటర్లు ఏర్పాటు చేసిరి. 1. త్యాగరాయ నగరం కానువెంటు స్కూలు, 2. హరింగటను రోడు మెసు, 3. కీల్పాకురోడులో నొక భవనం. ఈ కేంద్రాలలో ప్రజలు దాగొని యుండవచ్చును. ఇదివరకు వలె 24 రెస్టు కేంద్రాలు ఉండవనిరి.

ఆంధ్రమహాసభ భాషోపసంఘము

పాఠశాలలందును, కళాశాల లందును తెనుగు బోధించు విషయమై నివేదించుటకు ఏర్పడిన ఉపసంఘసభ 4వ తేదీన గుంటూరు శారదానికేతనమునందు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారి అధ్యక్షతక్రింద సమావేశమై ఆంధ్రదేశమునందలి కళాశాలలలోను, పాఠశాలలలోను తెనుగుబోధించు అధ్యాపకుల అభిప్రాయములను సేకరించుటకు తీర్మానించెను.

కావున అధ్యాపకులెల్లరును ఈనెల 20వ తారీఖునాటికి తమ తమ అభిప్రాయములను శ్రీ మండలపర్తి ఉపేంద్రశర్మగారు ఎం.ఏ. ఆంధ్రమహాసభ భాషోపసంఘ సమావేశకర్త బ్రాడీపేట గుంటూరు అను చిరునామాకు పంప ప్రార్థితులు.

భాషోపసంఘము తిరిగి గుంటూరులో శారదానికేతనమునందు 25-10-42 మధ్యాహ్నము సమావేశమై ఆ అభిప్రాయములను పరిశీలించి నివేదికను తయారుచేయును.

సికింద్రాబాదులో ఉరుదులో విద్యగరప ఏర్పాటు

ఆంధ్రమహాసభ కార్యవర్గం అసమ్మతిప్రకటన

బెజవాడ, అక్టోబరు 8:—

ది 27-9-42 నుండి నాయిదాపడిన కార్యవర్గ సమావేశము 4 వ తేది జరిగినది.

శ్రీ వి. యల్. శాస్త్రి, చారుగోవిందరావు, మల్లంపల్లి సోమశేఖరశర్మగార్లు స్థాయిసంఘ సభ్యులుగ చేర్చుకోబడిరి.

సికింద్రాబాదులో ఉర్దూభాషద్వారా విద్యగరపు పద్ధతి ప్రవేశపెట్ట మాచుచున్నారను వార్తను ఈ సభవారు గమనించి, పైజాము సంస్థానములో యీ వరకే ఈ పద్ధతివలన తెనుగువారికి జరుగుచున్న అన్యాయము, సికింద్రాబాదులో జరుగకుండ మానవలె నని కంటోన్మెంటు బోర్డు వారిని ఇండియా గవర్నమెంటు విద్యాశాఖాధికారులను కోరుచు తీర్మానము చేయబడెను.

హైదరాబాదు సంస్థానములో తెలుగున విద్యగరపవలెనని కోరుచు మరొక తీర్మానము చేయబడెను.

స్వదేశసంస్థానము లందలి ఆంధ్రభాగములను, బ్రిటిష్ ఇండియాలోని ఆంధ్రభాగములను కలిపి విశాలాంధ్రరాష్ట్రి మేర్పడవలెనను సూచనను ఈ సంఘమువారు ఆమోదించుచు తీర్మానించిరి.

మదరాసు ఏ. ఆర్. పి. ఏర్పాటులు

ఇతర నగరాలకన్న సంతృప్తికరంగా ఉన్నాయి

ఇండియా ప్రభుత్వ సభ్యుని అభిప్రాయం

మదరాసు, అక్టోబరు 10:—

సర్ జ్వాలాప్రసాదు శ్రీవత్సవగారు, ఇండియా ప్రభుత్వసభ్యులు మూడురోజుల నుండి మదరాసులో రక్షణ ఏర్పాటులన్నిగమనించి, నిన్న సాయంకాలం పత్రికాప్రతినిధులసభ జరిపి తమ అభిప్రాయం వెలిబుచ్చిరి.

మదరాసులోని ఎ. ఆర్. పి. సంస్థ యితర నగరాలకన్న చాల సంతృప్తికరంగా నుందని చెప్పిరి. ఎ. ఆర్. పి. దేశరక్షణము పార్టీ అభిమానాలకు సంబంధించినదికాదు. కనుక ఎల్లరు తోడ్పడవలెననియు, ముఖ్యంగా పత్రికలు సహాయంచేయాలనిరి.

ఇండియాత్రిభుత్వం సివిలు డిఫెన్సు డైరక్టరను హిబ్బర్టుసనుగారు తరువాత మాట్లాడుచు మదరాసు ఏ. ఆర్. పి. ఏర్పాటులగూర్చి అదే అభిప్రాయంతెలిపి, సుశిక్షితులను వేతనదళము గౌరవదళంకూడా ఉన్నదనియు, కంట్రోలుపద్ధతి బాగున్నదనియు, స్థిరపు పంపులు మాత్రం చాలినన్ని లేవనియు చెప్పిరి. మదరాసు ప్రమాదమునకు సరిగాగల నగరమనియు, అందుండి రక్షణయేర్పాటులు చాల బాగుండాలనియు, సరకు సప్లయి తగినంత వచ్చినపుడు రెండు నెలలలో స్థిరపు పంపులు తగినన్ని సరఫరా చేయబడుననియు చెప్పిరి. రక్షణ విధానమునం దారి లేరిన అనుభవజ్ఞులు, ఇంగ్లండునుండి రప్పింపబడినవారు యిపుడు ఇండియాలో అరు శిక్షణ పాఠశాలలందు పనిచేయుచున్నా రనియు, త్వరలో నిపుణులు తయారు కాగలరనియు తెలిపిరి.

తరువాత సర్ జ్వాలా ప్రసాదు శ్రీవత్సవగారు పత్రికా ప్రతినిధులకు ప్రశ్నలు వేయుమని కోరగ, కొందరు తమ సందేహములను తెలిపిరి. ఏ. ఆర్. పి. ప్రచరణ శాఖవారు పత్రికల సహకారమును బడయలేరు. పత్రికలకు తోడ్పడుట లేదని సూచింపబడెను. ఎ. ఆర్. పి. వారికి సెలకు రూ 10 చొప్పున భోజనానికి ఖర్చగుచున్నదని, కంట్రోలరు లాదంగారు తెలిపిరి.

ప్రమాదంవస్తే మదరాసు ప్రజలకు నగరంనుండి పంపివేయుటవసరమా లేదా, ఎటువంటి ఏర్పాటులు చేయాలని శ్రీవత్సవగారడిగిరి. ప్రభుత్వంవారు మదరాసులో ప్రజలు మదరాసులోనే ఉండగోరెదరు. కాని ప్రభుత్వంవారు మదరాసువిడిచిపోతే పుర జనులకూడా వెళ్లిపోదలచెదరనియు, అపుడు వారికన్ని సదుపాయములు ప్రభుత్వంవారే చేయాలనియు, ప్రతినిధులు సూచించిరి. ప్రభుత్వంవారి ప్రోత్సాహంపై యిటీవల పత్రికలలో ప్రకటింపబడిన ఒక వ్యాసమందు ఒకేరోడు కాలినడకకు విడువబడునని సూచింపబడెను, అది చాలదని కొందరు సూచింపగా మిలిటరీవారు ఆ ఒక్కరోడు కూడా యివ్వరు, తాను సివిలు డిఫెన్సుబాధ్యతవహించినందున వారితో వాదించి ఎక్కువరోడులు సివిలు ప్రజలకు ప్రత్యేకించవలసియుండుననియు, ప్రభుత్వంవారు యింకను ఆలోచించుచున్నారనియు, వారేమిచేసినా ప్రజలు ధైర్యంగానుండి, ఎవరిస్థానాలలో వారుండుట మంచిదనియు, సర్ జ్వాలాప్రసాదుగారు సూచించిరి. ఎ. ఆర్. పి. పనులందు ప్రజలందరు తోడ్పడాలని వేరొకసారి కోరి, సభ ముగించిరి.

ఏలూరులో శ్రీ రామకోటి ఉత్సవములు

ఏలూరు, అక్టోబరు 10:—

ఏలూరు శ్రీభగవత్ప్రార్థన సమాజము యొక్క శ్రీరామకోటి మహోత్సవము కారణాంతరములచే రెండు సంవత్సరముల నుంచి ఆపుచేయబడినది. ఈ సంవత్సరము అక్టోబరు 16వ తేదీ లగాయతు 20వ తేదీవరకు జరుపుటకు నిర్ణయించబడినది. యథాప్రకారం శ్రీ భగవద్గీతా పారాయణలు, సంకీర్తనలు, ఉపన్యాసములు, ప్రార్థనలు, పూజలు, భజనలు, జరుపబడును.

బ్రిటిష్ యుద్ధమంత్రివర్గం

భారతీయ ప్రతినిధులకు చెప్పనిరహస్యాలు లేవు

లండను, అక్టోబరు 9:—

బ్రిటిషు యుద్ధమంత్రివర్గంలో భారతదేశ ప్రతినిధులుగా సర్ ఏ. రామస్వామి మొదలియారుగారు, నవనగరు మహారాజా యసుజాంసాహెబుగారు నియమింపబడియున్నారు. రామస్వామి మొదలియారుగారికి లండనులోని యీస్టుఇండియా అస్సోసియేషను వారు గౌరవార్థంగా సభచేసిరి. ఆ సభలో రామస్వామి మొదలియారుగారు రిట్లు చెప్పిరి. యుద్ధ మంత్రివర్గంలో భారతీయ ప్రతినిధులకు చెప్పకుండా దాచియుంచెడి యుద్ధ వ్యవహారరహస్యము లేవియు లేవు. మిగిలిన యుద్ధమంత్రులతో సమాన గౌరవ ప్రతిపత్తి భారతీయ ప్రతినిధులకు కూడా యివ్వబడుచున్నది.

జాంసాహెబు ఉపన్యాసం

భారతదేశంలో అల్లరులు ఆందోళనలు చేసేవారి తరఫు ప్రతినిధులుగా మేము రాలేదు. అమెరీ చెప్పినట్లుగా భారతీయులు తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలి గాని పరాయిదేశంవారు భారతదేశ వ్యవహారంలో జోక్యం కలుగజేసికొనరాదు.

సంశయాత్ములకు శిక్షలు

వెయ్యిమంది జర్మనులు హిట్లరుఆగ్రహానికిగురియగుట

న్యూయార్కు, అక్టోబరు 10:—

జర్మను విజయమునుగూర్చి సందేహించుచు సణుచుచు మాట్లాడినందుకై వేయిమందికి పైగా జర్మనులకు జర్మనీలో శిక్షలు విధింపబడెను అని స్వీడెనునుండి అమెరికా వార్త వచ్చెను. శిక్షింపబడినవారిలో విద్యాధికులు చాలామంది కలరు.

జర్మనీకి ఫ్రాన్సునుండి కార్మికుల సప్లయి

ఫ్రాన్సునుండి జర్మనీకి కార్మికజనులను సప్లయిచేయుటవిషయములో యీ నెలాఖరు వరకు లావాలుగారికి వ్యవధి యివ్వబడెను.

ఢిల్లీ భవనములకు కాఫీరంగు

ఢిల్లీ, అక్టోబరు 10:—

పైనుండి శత్రువిమానాలకు క్రిందనున్న భవనములు బాగా కన్పించకుండుటకై ఢిల్లీలోని ప్రభుత్వ భవనములకున్నూ, ప్రయివేటు భవనములకున్నూ మొదట కాఫీరంగు వంటి పదార్థం పూయవలె నని గవర్నమెంటు ఉత్తరువు చేసిరి.

సివిలు డిఫెన్సు డిపార్టుమెంటువారు ఆపదార్థమును అమ్మెదరు.

(1-వ పేజి తరువాయి)

విదేశీయులు ముందు ప్రత్యేకహక్కులు కోరినపుడు విదేశనేరస్థులను తగినట్లు విచారణ చేసి నా కోర్టులు చేయలేవను కారణంవల్లనే కోరబడెను. కాని 19 శతాబ్దంలో యీ హక్కులుదారుణంగా పెరిగిపోయి, షాంఘై, టింట్సిను, హాంకోమున్నగు విదేశీయస్థానాలు విదేశీయులకు కోటలవలెనుండి అందున్న చీనాపోలీసులు ఉద్యోగులుకూడా పనిచేయకుండా తరిమివేయబడిరి. చీనా ప్రజలుగూడ తమ ప్రభుత్వం పరిపాలనక్రింద నుండ వీలు లేకుండా ఆ నగరాలనుండి తరిమివేయబడిరి. తగ యుద్ధంలో చీనా, బ్రిటను మిత్రమండలిలో చేరిందేఅయినా యుద్ధానంతరం జర్మనీ, ఆస్ట్రియా, రష్యాలకు చీనాలోగల ప్రత్యేకాధికారాలు తొలగిపోయినవి.

బ్రిటిషు వర్తకులు యికముందు చీనాలో తమ స్వంత సమర్థతనే వ్యాపారం చేసుకోగలరు. ప్రత్యేకహక్కులను కోరుటలేదు. యీ యుద్ధానంతరం యిటువంటి హక్కులుండ నవసరంలే దని లండను నగరవాసులు భావిస్తున్నారనియు రాయిటరు వాణిజ్యవిలేఖరి వ్రాయుచున్నాడు.

అమెరికా ప్రకటన

వాషింగటను, అక్టోబరు 10:—

చీనాలో ప్రత్యేక హక్కులను వదలుకొనదలచినట్టి ప్రకటన అమెరికామంత్రి సమ్నరువెల్సుగారు నేడు చీనారాయబారికి అందజేసిరి. వెల్సుగారు పత్రికా ప్రతినిధులతో యిట్లు పలికిరి: చీనాలోగల ప్రత్యేక హక్కులన్నీ వదలు కొనుటకు తమ రాయబారాలు జరపాలని మా ప్రభుత్వంవారు చిరకాలంనుండి పలుపెట్టియున్నారు. ఆ విధానం ఏమీ మారలేదు. చీనా జాతీయ వార్షికోత్సవం సందర్భమున అధ్యక్షుడు రూజువెల్టుగారు చీనాఅధ్యక్షుడు లిను సెమలిగారితో సందేశంపంపి గత ఏడాదిలో చీనా అమెరికాలకు గల మైత్రి దృఢతరమైనదని. ఈ యుద్ధంలో జయమొందేవరకు పోరాడేసంకల్పం దృఢమొనర్చుకొనుటకు యీ వార్షికోత్సవం తోడ్పడునని.

ఇదంతా కేవలం భేషజం

అమెరీప్రకటనపై అల్లాబక్సు విమర్శ

బ్రిటను తన సదుద్దేశములను రుజువుచేయ సిద్ధముగనున్నదా అను సవాలు

కరాచి, అక్టోబరు 10:—

ఇండియూచర్చ సందర్భమున అమెరిగారు గావించిన ప్రకటనగూర్చి అల్లాబక్సుగా రీక్రింది ప్రకటన గావించిరి:—

ఎంతకాలము సాధ్యమగునో అంతకాలము భారతదేశముపై అధికారం చలాయింపవలె నని చర్చిలు అమెరికాగార్లవంటి బ్రిటిష్ ప్రముఖుల ఉద్దేశమై యున్నది. బ్రిటిషు ప్రభుత్వము వారు గావించిన సూచనలను ఆధారముగ గైకొని భారతదేశములో అన్నిపక్షముల వారు ఒక నిర్ణయమునకువచ్చిన ఆ నిర్ణయమును అమలుజరుపు విషయమై బ్రిటిషు ప్రభుత్వమువారు శ్రద్ధతో ఆలోచించెదరని అమెరీగారు చెప్పుచున్నారు. కాని బ్రిటిషు ప్రభుత్వంవారు గావించిన సూచనలలో యుద్ధానంతరం ఏమిజరుగవలెనో సూచింపబడినదిగాని వెంటనే జాతీయప్రభుత్వం ఏర్పరచుటకు బ్రిటిషు మంత్రివర్గం అంగీకరించలేదు.

భారతదేశ సమస్యను ఈ విధంగపరిష్కరింపవీలు లేదు. యుద్ధానంతరం భారత సమస్య పరిష్కరింపబడును వాగ్దానం చేసినంత మాత్రాన యుద్ధఖర్చులకు భారతీయుల పూర్తిసహకారమును బ్రిటను పొందజాలదు. బ్రిటిష్‌వారి హృదయంలో మార్పు కలిగితే గాని భారతదేశీయుల సద్భావమును బ్రిటను పొందజాలదు. ఈయుద్ధంలో మిత్రమండలి రాజ్యాలకు అన్నివిధముల సహాయపడుటకు దేశరక్షణ కార్యములను ఉత్సాహముతో కొనసాగించుటకు భారత నాయకులు సిద్ధముగ నున్నారు. ఇందులకు అవసర మగు అన్ని విధములను త్యాగములను గావింప ప్రజలు సిద్ధముగ నున్నారు.

భారతదేశంలో ఐకమత్యం లేదని బ్రిటిషువారు చెప్పు నెపము కేవలము భేషజము.

అన్నిపక్షములకు ఐకమత్యము కుదిరిన స్వపరిపాలనాధికారముల నిచ్చుటకు బ్రిటను సిద్ధముగ నున్నదా? ఈ ప్రశ్నకు బ్రిటను యొసగు ప్రత్యుత్తరముపై బ్రిటను సద్భావము వెల్లడియగును.



దీనిని మీరు తప్పక చదువవలెను! ముఖ్య హెచ్చరిక!!

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

పాఠకులారా! నేను నేటివ్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యుడునుగాను, అయితే నా దుర్మదతల ఫలమును పొందవలసివచ్చెను. చెడునడతలచే రాత్రులయందు యింద్రియస్కలనమై తుదకు పుంస్త్వమునుకూడ పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. దినదినమునకు బలహీనుడనైతిని. హృదయమున అదురు, మూర్ఛ గలిగెను. రహస్యముగ వేలకొలది డాక్టరుల వద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. ఇటువంటి దురదృష్టమైన జీవితముకంటే, ప్రాణమును వదలుకొనుట మేలని తోచింది. అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించుభాగ్యము నాకు గలిగినది. నామీద అతనికి కరుణ గలిగినది. నేను అతనికి నా దేహస్థితికి పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, నేవించుటకు ఒక మందును, పై పూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను, అట్లే మూలికలను తెచ్చి, అతని యెదుటనే పై రెండు మందులను తయారు చేసి ఉపయోగించుటకు మొదలు పెట్టితిని.

పాఠకులారా! దేవుడు సాక్షిగ చెప్పుతాను. 7 వ దినమే నా యందు క్రొత్త యౌవనము గలిగింది కొన్ని మోతాదులును సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. అయినను మహాత్ముడు చెప్పినవిధముగ 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనుశక్తి గలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. ఈ మందును యింకను అనేకులకు యిచ్చి పరీక్షించుటచే దేహమునందు యౌవనము కలిగించుటకు యిది ఒక దివ్యౌషధమని ఋజువయ్యెను. జనుల మేలుకొరకు నే నీప్రకటన చేస్తాను. పుంసత్వమును గోలుపోయి, వేలకొలదిరూపాయలు ఖర్చుచేసి, గుణము పొందనివారి కిదౌషధము సేవించిన తప్పక గుణము కలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయ ఆర్డరులతో అడ్వాన్సు పంపవలెను.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/-

పై పూతకు ఉపయోగించు తైలము ... రు. 3/8/-

వీటియందు హానికలుగజేయు మందులు చేర్చలేదు. ముసలివారు ఉపయోగింపతగినది. ఆర్డరులను వెంటనే గమనించుటకు ఇంగ్లీషులో వ్రాయవలయును.

మెకన్సిక్ మేనేజరు, మద్రాసు. "నేను యీకంపెనీ వైద్యశాలకు వెళ్లి వీరికి లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" హకీమ్ ఎం. ఏ. రజిక్, కరాచి. "అనేక వ్యాధిగ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణము గలిగినది" వైద్యపండిత ఎ. డి. శర్మ ప్యాట్ఖషరిఫ్. "దీనికి సరియైన మందు లోకములో వేరేలేదు." "హకీమ్ ఎ. హెచ్. కాన్‌జహుగిరాబాద్" ఆశ్చర్యము గలిగించు గుణము యీ మందులో యున్నది. కొనియాడుటకు వీలులేదు. డాక్టరు వి. యస్. చాయులావు మదరాసు. "వరములు బలహీనతల్ల నావద్దకు వచ్చినవారికి రెజువినేటర్ మాత్రలను యిచ్చితిని. దీనిచే గుణము గలిగెను, రోగపీడితులు పూర్తిగ తృప్తి చెందిరని యిందుమూలముగా తెలియజేయుచున్నాను."

గ్యారంటీ:—ఈ మందుచే మీకు గుణము గలుగనిచో మందుధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసుచేసెదరు.

ముఖ్య గమనింపు:—వరములబలహీనత, నపుంసకత్వము, మొదలగు వ్యాధులకే ఉపయోగింపదగినది. మేహవ్యాధులకు ఉపయోగింపచ్చును. మంచిరక్తమును అభివృద్ధిపరచును.

వివరములకు, Manager,

DARUL - SHAFA GOLIAN (REGD.) A. P. M.
BATALA, PUNJAB.

దరులా - షాఫా గొలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

కనపడుటలేదు



రు. 50 లు బహుమతి

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా

దుగ్గిరాల గ్రామకాపురస్తులు నిమ్మగడ్డ సంగయ్యగారి మనుమడు (కుమార్తె కుమారుడు) అగు సుమారు 18 సం॥ల వయసుగల్గి ఆరవఫారము (school final) చదువుతూ యున్న పరుచూరి శ్యామసుందరప్రసాదరావు యింటివద్ద చెప్పకుండా ఎచ్చటికో 26-9-42 తేది బయలుదేరి వెళ్లినాడు. చహరా:—ఎడమకన్ను మెల్లగా వుండును. సదరు కుర్రవాని జాడ తెలియపరచినవారికి మా కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించిరు. 50 ల బహుమతికూడా ఇచ్చెదము.

నిమ్మగడ్డ సంగయ్యగారి కుమార్డు
శీతారామయ్య.

కావలెను

డ్రిల్లు డ్రాయింగు కంబైండు టీచరుగాని, సెకండర్గ్రేడు ట్రెయిన్డు ఫిజికల్ యిన్స్ట్రక్టరుగాని, టై.ఎం.సి.ఏ. ట్రెయిన్డు ఫిజికల్ యిన్స్ట్రక్టరుగాని కావాలి. కనీసం జీతం యెంతకావాలో తెలుపుతూ 31-10-42 లోగా దరఖాస్తులు పంపుతూ వచ్చును.

హెడ్‌మాస్టర్ అండ్ కరెస్పాండెంటు ఎస్. ఆర్. ఆర్. మిడిల్ స్కూలు, వానపాముల, వెంట్రప్రగడపోస్టు, కృష్ణాజిల్లా.

టెండరులు

రాజమండ్రి మునిసిపాలిటీ

ఈ మునిసిపాలిటీతాలూకు రోడ్డు,

బిల్డింగుపనులకు 24-10-42 వరకు ఆఫీసు వేళల్లో మధ్యాహ్నం 2 గంటలు మొదలు 4 గంటలవరకు సీల్డు టెండర్లు ఆఫీసులో కమీషనర్లుగారు తీసుకుంటారు. టెండర్లు మునిసిపల్ ఆఫీసులో 24-10-42 తేదీ సాయంత్రము 4-30 గంటలకు కమీషనరుగారు తెరుస్తారు. టెండర్లు నిర్ణీతఫారంలోనే పంపాలి. సదరుఫారాలు మునిసిపల్ ఆఫీసులో ఫారం 1-కి 4 అణాలు వంతున చెల్లించి తీసుకోవచ్చును.

టెండరునోటీసు కాపీలు, పనుల వివరాలు దిగువవారికి వ్రాసి తెప్పించుకోవచ్చును.

రాజమండ్రి 8-10.42 } ఎస్. అంకన్న, మునిసిపల్ కమీషనరు.

ప్రకటనలు

ఇందువల్ల సమస్తమైనవారికి తెలియ

పర్చునదేమనగా నర్సారావుపేట కాపురస్తుడు కొత్త వెంకట్రామయ్యగారి దత్తకుమార్డు కాశీ విశ్వనాథం మనోవైకల్యము కల్గినందున ఆతనిని లూనసీ ఆక్టుప్రకారం లూనటికుగా తీర్మానం చేయించుకొనుటకు గుంటూరుజిల్లాకోర్టులో నేను O.P. 134/42 నంబరున పిటీషన్ 1-10-42 తేదీన దాఖలు చేసినాను. యీ పిటీషన్ తీర్మానమగు వరకు కొత్తకాశీవిశ్వనాథంవల్ల యేవిధమైన విక్రయములు ఆన్యాక్రాంతములు యెవరున్నూ పొందకూడదు. అతనికి యన్నరున్నూ అప్పయిచ్చినట్లు నోట్లుగాని తనఖాలుగాని వ్రాయించుకొనకూడదు. యపరయినను యిందు స్పష్టతలేకముగా వ్రాయించుకొనినచో వారు నష్టపడుటయేగాని ఆయన యెట్టేటును పైందుచేయజాలరు. గనుక యీ నోటీసు మూలకముగా అందరికి తెలియచేయడమైనది.

అరవపల్లి వెంకటశేషాద్రి,
7-10-42 పిటీషనరు.

నెలకు రూ 500 లు
సంపాదించుకోండి.

మా క్రోమ్ న్యూగోల్డు, దాని ఆభరణముల ఏజన్సీకి వ్రాసుకోండి. నెలకు రు. 500 గణించవచ్చును. ఈబంగారం కాంతి వర్ణం, మాసిపోదు. గీటురాతిపై సవరంబంగారంవలె గీటుపడుతుంది. అసలు బంగారంతో కలుస్తుంది. దానివర్ణం చాలాకాలంవరకు వుంటుంది. ఒక జత చెవిపోగులు, 2 జతల గాజులు, 2 క్రొత్తరకపు ఉంగరాలు, 6 తులాల క్రోమ్ న్యూగోల్డు నాణెములుగా పంపబడును. పూర్తి క్యాటలాగు ఏజన్సీ మరతులు ఉచితము.

FANCY NEW GOLD WORKS,
Halka No. 34, Lahore. (A. P. M.)

ఈవారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

అక్టోబరు 12 వ తేదీ మొ॥ 18 వ తేదీ వరకు వారఫలితాలు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించవది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగునుగాన ప్రమాణములుగ నెంచరాదు.]

గ్రహస్థితి

రవి (కన్య, 17 నుంచి తుల) చంద్రుడు (తుల వృశ్చిక ధనుస్సు మకరములు) బుధ శుక్ర కుజులు (కన్య) గురువు (మిథునం) శని (వృషభం) 12. కుజ బుధ సమాంశ 15. బుధ శుక్ర సమాంశ 14, శుక్ర శని (కోణం) 16 బుధ శని(కోణం) 18 రవి గురు (కేంద్రం)

ధరలు

పట్టు, ఉన్ని, ప్రత్తి, (బ్రోచి)

ఉన్ని, పట్టు, పరిశ్రమ తగ్గుటవలన ధర ఇంకా కొంచెము హెచ్చును. ప్రత్తి ఈ వారాంతములోపుగకొని 4 వ వారములో అమ్మిన కొంతలాభకరము. ముగింపుధర 15 తక్కువగను, 14, 16 ఎక్కువగను ఇతర తేదీలలో నిలుకడగను నుండును.

బంగారు - వెండి

బంగారు వారాంతమున కొంచెము తగ్గును. వెండి కొంచెము హెచ్చును.

వాటాలు

ఈవారము 16 లోపుగ కొని (మిల్లు ఊక్కు, సిమెంటు షేర్లు) పై వారములో అమ్ముట లాభకరము.

ధాన్యములు - ఆహారవస్తువులు

ఈ వారములో కుజ, బుధ, బుధ శుక్ర, సమాంశస్థితి వలన ఎన్నని ధాన్యములు, (కందులు, ఉలవలు, మిర్చి, మొ॥ పొట్లు ధాన్యములు (బియ్యము, జొన్నలు మొ॥) ఆరువారములవరకు కఱవు కలుగును. నూనెలు క్రమేణ హెచ్చును.

వర్షము

దక్షిణ తూర్పుతీరజిల్లాలయందు వారాంతమున వర్షము బాగుగ కురియును.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో మీ ముఖ్యయత్నాల్లో అపరిచితులవల్ల కొంత ఆటంకం, కాలవిలంబం ఏర్పడినా నైపుణ్యంతో వారాంతంలోపుగానే నెరవేర్చుకో కలుగుతారు. 12, 13 ప్రయాణం చేయవలసియుంటే జాగ్రత్త అవసరం. ఆరోగ్యం కూడా బాగా యుండదు. మనస్సుకు నొప్పి కలిగే పరిస్థితులు ఏర్పడుతవి. స్పెక్యులేషన్ వద్దు.

12- అజాగ్రత్త, ప్రయాణభంగం, 18-సంతోషం, వింతవార్త.

వృషభం

[కృత్తిక 2, 3, 4 పాదాలు; రోహిణి, మృగశిర 1, 2 పాదాలు]

లగ్న ద్వితీయంలో గురుబలం తగ్గినందువల్ల ద్వితీయాధిపతి అస్తంగతుడై స్వస్థానంలోనైనా క్రూరులతో చేరడంవల్ల మీరు మీ కుటుంబ, ఆర్థిక, ఆరోగ్య పరిస్థితుల్లో జాగరూకులై యుండండి. మనస్సు గజిబిజిగా యుంటుంది. విధిలేక ఇష్టంలేని వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోవలసి యుంటుంది. ప్రయాణం అనుకూలం కాదు. స్పెక్యులేషన్ కొంత లాభకరం.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ ముఖ్యకార్యక్రమంలో ప్రత్యేకశ్రద్ధవహించడం అవసరం. అయినా వ్యాపారవ్యవహార పరిస్థితుల్లో, ఉత్తర ప్రత్యుత్తరాలవల్ల అనుకూలత కలుగుతుంది. 17 లోపుగా చిన్నప్రయాణం చేయవలసియుంటుంది. రాజ్యాధిపతి ధనంలో యుండిచూడడం మీ ఉద్యోగ, ధనస్థితుల పురోభివృద్ధి సూచిస్తుంది. నూతన యత్నానికి 13, 14 మినుల అనుకూలం.

కర్కాటకం

(పునర్వసు, 4 పాదం, పుష్యమి, ఆశ్లేష.)

లగ్నంలో గురువు, తృతీయ లాభాల్లో క్రూరగ్రహబలం. (తృతీయ రాజ్యాధిపతులతో) ఈ వారంలో అనవసర సందేహాలకూ, తాత్కాలికాటంకాలకూ తావు యివ్వక ధైర్యంతో యత్నకార్యాల్లో ముందుకరావటం అవసరం అని సూచిస్తున్నది. ప్రతికూలతుల వ్యూహాన్ని భేదించకలుగుతారు. పృత్తి వ్యాపారాల్లో మేలు కలుగుతుంది. ప్రయాణం సౌఖ్యకరం కాకపోయినా లాభకరం.

సింహం

(మఘ పుబ్బ ఉత్తర 1 పాదం)

తాత్కాలికంగా సైనా ముఖ్య గ్రహబలం ద్వితీయంలో, పంచమాధిపతి వ్యయంలో, మీలోచాలామందికి పరిస్థితులు ముందుగోయి, వెనుక నూయిగా కాన్పించగలవు. సహజధైర్యం తగ్గుతుంది. భూషణ దూషణలకు చెవియొగ్గడంవల్ల మనస్సు చికాకుగా యుంటుంది. చిన్నప్రయాణం చేస్తారు. కాని సుఖకరం కాదు. స్పెక్యులేషన్ వద్దు.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు.)

ఈ వారంలో గురువు లాభంలో చేరినా లగ్నంలో క్రూరగ్రహబలం తగ్గనందువల్ల 17 వ తేదీదాకా వృత్తివ్యాపారాల్లో ప్రత్యేక శ్రద్ధ, జాగ్రత్త వహించడం అవసరం. చరాస్తిపరిష్కారయత్నం చేయువద్దు. ప్రయాణం17 తర్వాత అనుభవించుదు. ఆరోగ్యం తగ్గియున్నా ఆయుష్కారకుడు భాగ్యంలో మినుల శుభుడు. క్రమేణా ఆరోగ్య వృద్ధి కలుగుతుంది. స్పెక్యులేషను వద్దు.

తుల

(చిత్త 3, 4 పాదాలు; స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

అష్టమంలో శని, ద్వాదశంలో రవి, కుజులు, ఈగ్రహబలం 17 నుండి కొంత మారినా నవంబరు రెండో వారాంతందాకా మీవృత్తి వ్యాపారాలు దినగండంగా కాన్పించే సూచనలున్నవి. మీసహజమనోబలాన్ని, నైపుణ్యాన్ని ప్రదర్శించవలసి యుంటుంది. ఆరోగ్యం, కార్యదీక్ష, కుటుంబపరిస్థితులూ అన్నిటినీ సర్దుకోవలసి యుంటుంది. ఆర్థికస్థితి హెచ్చుతుంది. స్పెక్యులేషను, వ్యాపారం మినుల లాభకరం.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో మీరు మీ ముఖ్యవ్యవహారాల్లో కొంత సహజమేధాశక్తిని ప్రదర్శింపవసరం ఏర్పడినా, ఇతరులను నమ్మకవ్యవహరిస్తేనే మేలుకలుగుతుంది. ముఖ్యవ్యవహారాల్లో మార్పుదల అనుకూలించదు. ప్రయాణం, 13 తర్వాత మేలుకాదు. ఇరుగుపొరుగుతో తగాదాలు సర్దుబాటు అవుతవి. స్థిరాస్తి పరిష్కారం నూతనయత్నం 12-13 మినుల లాభకరం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

లగ్నాధిపతి తాత్కాలికంగా అష్టమంలోచేరినా స్వసుఖస్థానసమీక్షణం కలిగియుండడంవల్ల నూ, ముఖ్య గ్రహబలం రాజ్యంలో అధికంగా యుండడంవల్లనూ ముఖ్యరంగా లన్నిటిలో కూడా మీదేపైచేయి. ముందుముందు మీ సలహా, మీ అనుకరణ, బహుమందికి మేలు కలిగిస్తుంది. కుటుంబపరిస్థితులు ఆరోగ్య, ఆర్థికస్థితి మేలుగాయుంటుంది. ప్రయాణం వద్దు. స్పెక్యులేషన్ లాభకరం.

మకరం

(ఉత్తరాషాఢ 3 శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదాలు)

లగ్నానికీ, లగ్నాధిపతికీ కోణంలో ముఖ్యగ్రహబలం అనుకూలంగా కాన్పించినా ముఖ్యరంగా లన్నింటిలోకూడా కడుమెలకువ కలిగియుండడం అవసరం. ప్రయాణ సంబంధ ఉద్యోగాలు కష్టంగా కాన్పించడం, ప్రయాణంలో పొరపాట్లు నష్టంకలిగే సూచన లున్నవి. ప్రతికక్షులకు అకస్మాత్తుగా కలిసివచ్చేలున్నవి.

15, 16 అనారోగ్యం, అసంతృప్తి, 14, 18 ఉల్లాసం.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ ఆరోగ్య ఆర్థిక పరిస్థితులు సామాన్యంగాయున్నా, కుటుంబ, సామాజిక వ్యవహారాలు తాత్కాలిక ఆటంకాలను లక్ష్యంచేయక ఉత్సాహంతో జరుపకలుగుతారు. ప్రయాణం 13, 14 లలో తప్ప అనుకూలంగా జరుగదు. ఋణదాతలకు ఏదో సమాధానం ఇస్తారు. కాని వారికి నచ్చదు. స్పెక్యులేషన్ లాభకరం.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.)

ఈ వారంలో మీ పరిస్థితులు 16 నుండి క్రమేణా ప్రోత్సాహకరంగా యుండే సూచన లున్నవి. యత్నకార్యాలకు ఉత్సాహంతో జరుపుతారు. కాని ఫలం అనుకున్నంతి యుండదు. ఇరుగు పొరుగువారితో మనస్పర్థ ఏర్పడవచ్చు. పారస్వతయత్నం 15 తర్వాత సాగుతుంది. బిడ్డలకు అజీర్ణం, జలుబుచేస్తుంది. ప్రయాణం చేయకుంటేనే మేలు. స్పెక్యులేషన్ వద్దు.

ఆంధ్రదేశ వార్తలు

అనకాపల్లి

అక్టోబరు 9:— ఏలూరు వాస్తవ్యులు శ్రీమతి కె. రాజ్యలక్ష్మమ్మగారు అనకాపల్లి శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానమందు సుమారు నెలరోజులు శ్రీ మహాభారత చరిత్రను హరికథారూపమున కాలక్షేపములు జరిపిరి. 2-వ తేదీని పట్టాభిషేకోత్సవము జరుపబడెను. శ్రీ దేవస్థానసంఘమువారు రు 116 కట్ను మొసంగిరి. పురజనులనేకులు చాలా కానుక లొసంగిరి. (స్వ. వి.)

నూజివీడు

అక్టోబరు 9:— శ్రీ రాజావారి హైస్కూలు విద్యార్థిసంఘముయొక్క రజతోత్సవములు 17, 18 తేదీలలో శ్రీ ఉయ్యూరు రాజావారి ఆధిపత్యమున జరుగునని యు, ప్రత్యేకాహ్వానములు ఒకవేళ చేరకపోయినను, ఇదియే ఆహ్వానముగా భావించుకొని, పూర్వవిద్యార్థు లెల్లరును దయచేయవలెనని కార్యదర్శులు తెల్పుచున్నారు. (స్వ. వి.)

కోలవెన్ను

అక్టోబరు 7:— బెజవాడతాలూకా కోలవెన్నులోని కృష్ణదేవరాయల పుస్తకభాండాగారం వార్షికోత్సవం శ్రీ చుండూరి వెంకటరెడ్డి శ్రేష్ఠిగారి అధ్యక్షతను 4 వ తేదిన జరిగెను. శ్రీమతి బొద్దిపాటి సీతాబాయమ్మగారు ప్రారంభోత్సవం జరిపిరి. చెడుగుడు పోటీలలో గెలుపొందినవారికి శ్రీ రావుసాహెబు తల్లభనేని బాపయ్య చౌదరిగారు బహుమతులు పంచిపెట్టిరి. (జ. వి.)

ఉప్పుగుండూరు

అక్టోబరు 8:— ఇచ్చట వ్యాపారస్థులు చందాలు వేసుకొని బీదలకొరకు శ్రీ దేశోద్ధారక గ్రంథాలయ భవనంలో చౌకధరల కొట్టు పెట్టి ఆహారధాన్యము అమ్ముచున్నారు. (జ. వి.)

ముడికి

అక్టోబరు 9:— ఈ గ్రామమున నూతనముగ 'శ్రీ శారదావిద్యాలయ' మను పేర నొక విద్యాలయము స్థాపింపబడినది. శ్రీయుత రావిపాటి నారాయణమూర్తిగారు వ్యవస్థాపకులుగను, శ్రీయుత 'రాష్ట్రభాషావిశారద' దినవహి సూర్యప్రకాశరావుగారు అధ్యాపకులుగను ఉన్నారు. (జ. వి.)

పాలకొల్లు

అక్టోబరు 8:— పాలకొల్లు విద్యార్థి సంఘం ప్రతినిధులు నరసాపురం తాలూకా సబ్‌కలెక్టరుగారిని సందర్శించి, తెల్లకాగితాలు నిర్ణయింపబడిన ధరకన్న రెండురెట్లు అదనంగ విక్రయింపబడు చున్నవని తెలిపిరి నగరంవర్తకులవద్ద నున్న కాగితం నిలవలో కొంతభాగమును నిర్ణయమైన జెలుపు విద్యార్థి సంఘం కో-ఆపరేటివు సొసైటీకి ఇవ్వవలెనని కోరిరి. ఈ విషయమై విచారణ జరిపి విద్యార్థుల కోరికను సఫలపరుప కలెక్టరుగారు వాగ్దాన మొసగిరి. (జ. వి.)

బెజవాడ

అక్టోబరు 8:— శ్రీ వీరమాచనేని కనకబాపయ్యచౌదరిగారిని మరల మూడేండ్లు ఇచట అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరుగ సర్కారువారు నియమించినారు. (స్వ.వి.)

కాకినాడ

అక్టోబరు 5:— శ్రీ పెనుపోతుల సూర్యనారాయణరావుగారు, కొంతమంది మిల్లు యజమానులతో 3 వ తేదీన క్రూడ్ ఆయిల్ సప్లయి ధరలనిర్ణయము సరిగాఏర్పాటు గావించవలసిన దని కలెక్టరుగారిని కోరిన మీదట ఈరోజున తూర్పుగోదావరిజిల్లాలో క్రూడాయిలు ధరకంట్రోలు చేసెదమని జిల్లా కలెక్టరుగారు ఉత్తరువు జారీచేసిరి. స్వ.వి.

అనంతపురం

అక్టోబరు 5:— బియ్యము మొదలగు ఆహారధాన్యములు కావలసినన్ని దొరకుటకు కష్టమగుచుండుటవల్ల, అధికారముపొందిన బియ్యపు వర్తకులను ప్రోత్సహించి చౌకధాన్యపు డిపోలను స్థాపింపవలసినదిగా జిల్లాలోనుండు రివిన్యూ డివిజనల్ ఆఫీసర్లకును, తహసిల్దార్లకును, జిల్లా కలెక్టరు శ్రీ టి. ఎస్. రామచంద్రన్ ఐ. సి. ఎస్. గారు ఉత్తర్వు చేసియున్నారు. వీరు అందరికి ధాన్యము దొరకునట్లుచేయుటకు అమ్మకము చేయక నిలువచేసిన సరకును అమ్మునట్లు చేయవలసినదిగా కూడ కోరినట్లు తెలిసినది. (స్వ. వి.)

ఉదయగిరి

అక్టోబరు 6:— ఈదినం సాయంకాలము శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతక్రింద గొప్ప సభ జరిగెను. హెచ్చు పంటలు పండించుటకై సర్కారు వారు కలుగజేసిన వసతులను శ్రీ యస్. మాలకొండారెడ్డిగారు సభ్యుల కెరుకపరచిరి. శ్రీ రామచంద్రారెడ్డిగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులనూర్చి ముచ్చటించుచు హెచ్చు పంటపండించు ఆవశ్యకతను గూర్చి విపులముగ నుడివిరి. (జ. వి.)

మీకు ఒంట్లో బాగుంటేగాని ఉత్సాహంగా కనబడరు

మీ చుట్టూగల స్త్రీలను చూడండి. వారిమొగత్తె నలుగురి నోళ్లలో నానుతువుంటుంది. వారిని అంత అందంగా జేసిందేమిటి? వారిలో చాలామందికి సాధారణపు కళ్లు, ముక్కు, జుట్టు మాత్రమే కలవు. మీకన్న పెద్ద అందంగా వుండవు. వారిలో వుండే ఘనత యేమిటి?

మీరు తెల్సుకోలేరా? ఆస్త్రీలకు శరీరంలో ఒక విధమైన శక్తి కలదు. వారు శరీరంలోపల, బయటకూడ పరిశుభ్రంగా నుంచుకొంటారు. లోపల మందంగా వుంటే బయట శుభ్రంగాయున్నా యేమి ప్రయోజనంలేదు.

ఆ అందాన్ని మీరుకూడ సంపాదించుకోవచ్చు. మీరు చూపులకు సాధారణపు అందంగాకూడా లేకున్నా, గుంపులలోకల్లా అందంగా యుండునట్లు చేసుకోవచ్చును.

మీరు బాహ్యశుచికై శుభ్రంగా రుద్దుకున్నట్లుగానే, అంతశ్శుచికిగాను ప్రతిదినం ప్రొద్దున్నే ఒక అర్థగ్లాసు వేడినీళ్లలో, ఒక టీస్పూనులో 4-వ వంతు మొదలు అరచెంచావరకు కృష్చన్ కలుపుకుని త్రాగండి. అట్లాగే వరసగా ఆరువారాలు పుచ్చుకోండి. మీముఖం తోముకొనటం యెట్లామర్చిపోరో—అట్లాగే దీన్నికూడా మరవకండి.

కృష్చన్ సాల్టు మీకు, కెమిస్టు లందరివద్ద స్టోరుగోళ, బజారులోను దొరకుతుంది.

కృష్చన్ సాల్ట్స
Kruschen Salts

చోడవరం

అక్టోబరు 1:— జిల్లా దివ్యజ్ఞాన లాజీల కాన్ఫరన్సుకై, అనకాపల్లి దయచేసిన శ్రీ పైడా రామకృష్ణయ్య జమీందారుగారు, సెప్టెంబరు 28 తేదీని ఈగ్రామం దయచేసినసందర్భంలో స్థానిక దివ్యజ్ఞానసమాజం వారు అల్పాహారపునిందు చేసి, గౌరవించిరి. శ్రీ జమీందారుగారు, వికలాంగుల ధర్మసత్రం, హరిజనాశ్రమం, శ్రీ శివకామేశ్వరీ భవనమునకు కూడ వెళ్లిరి. (స్వ వి)

కొవ్వూరు

కొవ్వూరు, అక్టోబర్ 5:— కొవ్వూరు తాలూకా ప్రభుత్వసహాయ ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయులు యిక్కడ మూడో తేదీని సభచేసి తమకు ప్రభుత్వంవారు 1-1-42 తేదీనుండి దయతో నెలకు 4రూ॥ అలవెన్సును యిచ్చినందుకు కృతజ్ఞతా దెలుపుతూ యీ హెచ్చు ధరరోజులలో తమ స్వల్పజీతాలు కుటుంబపోషణకు చాలుటలేదనియు, గనుక ప్రభుత్వము తమ జీతాలనుకూడా హెచ్చించాలనియు కోరుతూ తీర్మానం గావించిరి. (జ. వి.)

సూళ్ళూరుపేట

అక్టోబరు 6:— శ్రీ పి. రంగారావుగారి యొక్కయు, స్థానిక వ్యాపారస్థులయొక్కయు ప్రయత్నములచే 6-9-42 వ తేదీన చవుకగా బియ్యం అమ్ముటకుగాను ఒక నష్టపుకొట్టు పెట్టిరి. ఒక నెలకు మండియు ఈకొట్టు సంతృప్తికరముగా పని చేయుచున్నది. (స్వ. వి.)

మదనపల్లి

అక్టోబరు 8:— మద్రాసులోని జై. ఎం. ఐ. ఏ వారి బ్రాంచియొకటి చిత్తూరు జిల్లా బోర్డు మాజీ ప్రెసిడెంటు శ్రీ టి. యస్. రామకృష్ణారెడ్డి యం. యల్. ఏ. గారు నేడు బహిరంగపఱచిరి. కళాశాల ప్రిన్సిపాలు శ్రీ సి యస్. త్రిలోకిక్ గారధ్యక్షతవహించిరి. మద్రాసుమాజీమంత్రి శ్రీ వి. రంగనాథంగారు దీని నిచట స్థాపించుటకై చేసిన కృషి కొనియాడబడెను. (స్వ. వి.)

శ్రీకాకుళం

అక్టోబరు 6:— సింగపురం గ్రామంలో గాంధీజయంతి సందర్భములలో 24 గంటలు దారముతీయుటయు, సూత్రయజ్ఞములోని దారము గాంధీగారికి బహూకరించుటకును నిర్ణయించి రాట్నముపైని దారము తీయుపోటీలు జరుపబడినది. సుమారు 80 మంది పాల్గొనిరి.

రూ. 1000 బహుమానము

ఋతుస్రావం

సెయ్యోలైఫ్ పిల్సు ఏ కారణంవల్ల మెంతకాలమునుండి ఆగిపోయినను ఋతుస్రావమునైనా బట్టి-కోజలో సరిచేసి, నెల నెలకు ముట్లు అయ్యేటట్లు ఖరర్చుగలదు. సూచి 100 పిల్లు విజయమునకు గ్యారంటీ. వెల రు. 5-8-0. వి. పి. ఛార్జీ అదనం.

జన్మనిగ్రహం

దంపా: బిడ్డలు పుట్టకుండా వుండడానికి నమ్మకమైన, సులభమైన మార్గం. రెండేళ్లదాకా పూచీ కత్తువుంది. వెల రు. 2-4. శాశ్వతంగా బిడ్డలు పుట్టకుండుటకు పూచీకత్తువుంది వెల రు. 5-4. బాగా గుణమియ్యకపోతే రెండిరేటు పైసా తిరిగి పంపివేయుటకు గ్యారంటీ. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపాలి.

ఈ మందులలో యేదైనా పనిచెయ్యలేదని బుజువుచేసినవారికి రు. 1000 లు బహుమతి.

KAVIRAJ L. SINGHA B. R. V. B. (A. P. R.) Tarn Taran (Punjab),

ఆనందము....
నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సురెన్సు కంపెనీ, లిమిటెడ్.

మేనేజింగ్ ఏజంట్లు: మార్టిన్ అండ్ కో, 12, మిషన్‌రో, కలకత్తా.
మద్రాసు ఆఫీసు: 334 తంబుచెట్టివీధి. బెజవాడ ఆఫీసు: బెసెంటురోడ్డు.

ప్రశస్తమైనవి ప్రత్యక్షఫలప్రదము
ఆయుర్వేదౌషధములు
ఎచ్చట లభించును?
ఆళ్వారసాయనశాల, ముక్త్యాల



మీరు మలబద్ధము, అజీర్ణము, పిత్తము, కడుపుబాధలు, ఇతరములగు యిట్టి సంకటములచే బాధపడుచున్న అంతస్శుచికై చూచుకొనుడు. ప్రతిదినము వ్యాయామము చేయుడు, మంచి గాలిని పీల్చుడు, మితిగా తినుడు, త్రాగుడు. కాని ఆరోగ్యమునకు ముఖ్య సూత్రము మీ శరీరములోపల శుభ్రముగా నుంచుకొనుటయే యని గుర్తుంచుకొనుడు.

ప్రతిదినము ఒక గ్లాసు ఆండ్రూస్ లివర్‌సాల్టు సేవించిన అది మీకు సంపూర్ణ అంతస్శుచిని చేకూర్చును. రుచిగలది. వాడుట సులభము, అలవాటు కాదు. ఆండ్రూస్ లివర్‌సాల్టు అనారోగ్య కారణమైన శరీరములోని కల్మషములను పోగొట్టును. అది సుఖవిరేచనమునట్లు జేయును, రక్తమును పరిశుభ్రపర్చును, శరీరమంతకు హాయి, శక్తిని చేకూర్చును.

అంతస్శుచికి ప్రతిదినము సేవించుడు.

ఆండ్రూస్ లివర్ సాల్టు

ANDREWS
LIVER SALT

ఆరోగ్యమైన పానీయము, విరేచనకారియైన టానిక్
శుభ్రపర్చును - చలువచేయును - హాయిగొల్పును - శక్తినిచ్చును

No 95

ఒకప్పుడు మంచం పట్టెను
కాని
యిప్పుడు తిరిగి ముష్టియుద్ధపు
గోదాలో సిద్ధమైనాడు



అమృతవల్లి కషాయంతో
మీ రక్తమును శుభ్రపర్చుకొనుడు.
అది క్రొత్త రక్తమును, సత్తువను చేకూర్చును.

ఒక్క బుడ్డి రూ. 1-8-0

Kaviraj
N. N. SEN & CO, LTD.,
18/1, Lower Chitpur Road,
CALCUTTA.

ఇప్పుడే వచ్చినై? చాలా చౌక

బిల్లలు చేయు మెషిను

అందంగావుండి చాలాకాలం మనునట్టి మెషిను. అతి సులభంగా పనిచేస్తుంది. 25 తులాల బరువు. అది 3/8", 5/16" రెండు డయామీటర్లు ½ మొదలు 10 గ్రెయినుల గుండ్రని బిళ్ళలు తయారుచేస్తుంది. అది గంటకు 300, 400 బిళ్ళలు చొ॥ పొడుకులేక పేస్టుతో 'ఆస్పో' మొదలగు విదేశీదరుల స్టాండర్డునకు సరిగా తయారుచేస్తుంది. ట్రేడుమార్కు గూడ వేసుకోవచ్చు. నికరం వెల రు. 15, పోస్టేజి 0-9-0 నచ్చకపోతే డబ్బు వాపసు.

18, 28, 40 తులాల బరువుగలిగి 5/16" డయామీటరుతో ½" గ్రెయిను మొదలు 4 గ్రెయిన్ల బిళ్ళలు తయారుచేసే మా స్వంత మిషన్లు వున్నవి. ఖరీదు రు. 7, 3/8" డయామీటర్లు మొదలు 10 గ్రెయినుల బిళ్ళలది రు. 8-0-0, ½" డయామీటరు, 12 మొదలు 25 గ్రెయినుల బిళ్ళలది రు. 9-0-0. పోస్టేజి ప్యాకింగు వేరు. మాత్రలుచేయు మెషిన్ రు. 15, అర్డరుతోకూడ రు 2 ల అడ్వాన్సు అవసరము.

THE MEDICAL MACHINES SUPPLY CO., No. 207, Cawnpore U. P.

ఈశ్వర్సు
గనోక్వెల్
అన్నిసెగలను తగ్గించును.
24 గంటలలో గుణము.
సత్యంలేదు.
నకలు మందులు చూచి మోసపోకుడు.
"ఈశ్వర్సు" మరువకుడు.
ఈశ్వర్ ఫార్మసీ పి.బి 127. మద్రాసు.

రత్నపురుషలేహ్యం
నూరుసంవత్సరములనుండి
ప్రసిద్ధి కెక్కినది.
బలము, రక్తము, వీర్యవృద్ధి చేయును.
అన్నిషాపులలోదొరకును.

సాముదాయిక జరిమానాలు

—(*)—

నాగపూరులో యిండ్లసోదాలు

బెంగుళూరులో 27 బాలికల అరెస్టు

బొంబాయి, అక్టోబరు 10:—

కనరాజిల్లాలో హతిసేరి, అజ్జూరు, ఆగనూరు, బెలిసెరి, అవర్సా గ్రామాలమీద టెలిగ్రాపు లైనులకు రాకపోకలకు నష్టం గల్గించినందులకై 15 వేల సాముదాయిక జరిమానాను విధించుచు బొంబయిప్రభుత్వం వారు తుత్తరువు జేసిరి.

పుర్లీవర్కు షాపులో ప్రేలుడు

నిన్నరాత్రి పుర్లీలో ఒకవర్కుషాపులో ప్రేలుడు జరిగెను. మంటలు లేచేటప్పటికి పనివారు వాటి నార్పిరి. ఎవరికిని గాయములు తగలలేదు. నష్టమేమున్నిలేదు.

అహమ్మదాబాదు పరిస్థితి

అహమ్మదాబాదు, అక్టోబరు 10:—

ఈఉదయం ఖాడియాలో ఒకగుంపు పోలీసులమీద రాళ్లురువ్వగా వారు తుపాకులను రెండుసార్లు కాల్చిరి. ఒకరికి గాయములు తగిలినట్లు తెలిసినది. కాంగ్రెసు పతాకోత్సవమును నిషేధిస్తూ బళోడా సంస్థానం వారు తుత్తరువుచేసినట్లు అక్కడి పత్రిక ఒక ప్రచురించెను.

సంయుక్తరాష్ట్రాలు :

లక్నో, అక్టోబరు 10:—

ఒక కాంగ్రెసువాదిని ఇండియా డిఫెన్సు రూల్సుకింద పోలీసువారు అరెస్టుచేసి అతని దగ్గర ఆక్షేపణకరములైన పోస్టర్లు కరపత్రములుండగా పట్టుకొనిరి.

యూనావు పోలీసువారును అట్లే ఒకరిని పట్టుకొని కొన్ని కరపత్రములనేగాక ఒక రెండు అరల తుపాకీని రెండు తోటాలను అతనిదగ్గర పట్టుకొనిరి.

సీతాపూరులో రెండు ఉత్తరాల పెట్టెలకు నిప్పుపెట్ట ప్రయత్నముజరిగెను. త్వరలోనే ఆ పెట్టెలలో ఫాస్ఫరసు పొట్లం పడేసినట్లుకనుగొనినప్పటం యెక్కువ కలక్కముందే దానిని తీసివేసిరి.

అసాంరాష్ట్రంలో సాముదాయిక జరిమానా

షిలాంగు, అక్టోబరు 9:—

కౌమరాప్ జిల్లాలో పది శాంతసేనకాంఫలను అక్రమసంఘస్థులనుగా ప్రకటించిరి.

డరాంగు కాంగ్రెసుకమిటీ దాని ఉపసంఘములు శాఖలు అక్రమసంఘములుగా గవర్నరుగారు ప్రకటించిరి.

కౌమరాప్ జిల్లాలో 20 గ్రామాల వాస్తవ్యులమీద 4450 రూపాయలున్ను, గోల్పరా జిల్లాలో 39 గ్రామాల వాస్తవ్యులమీద 23 వేలు రూపాయలున్ను సాముదాయిక జరిమానా విధించిరి.

పడ్డ నదిపాలు

గౌహతి, అక్టోబరు 7:—

నిన్నరాత్రి ఉత్తరగౌహతీలో కొందరు యెవరో అల్లరివాళ్లు యెద్దులబోట్లమీద పడ్డ, కప్పుగడ్డి, వెదుళ్లపట్టుండగా వాటిని బ్రహ్మపుత్రానదిలో పడవెట్టిరి.

అసాం అసెంబ్లీ సభ్యుని అరెస్టు

మరొక అసాం అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ సభ్యుని అరెస్టు చేసిరి. వీరితో మొత్తం 18 మంది అసాం అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ సభ్యులు అరెస్టయినట్లు.

బెంగాలురాష్ట్రం:

జెస్సూరు, అక్టోబరు 9:—

జెస్సూరు పట్నంలో లైసెన్సు లేకుండా అయిదుసరు అంతకు పైగా జేరి ఊరేగింపులు యేమిన్నీ జరుపరాదని జిల్లా మేజస్ట్రేటు నిషేధిస్తూ ఉత్తరువుల జేసిరి.

సెరాజిగంజి, అక్టో 9 :—

టెలిగ్రాపు తీగకోసిన నేరానికి యిద్దరిమీద పోలీసువారు ఇండియా డిఫెన్సు రూల్సు కింద యిద్దరపై చార్జి షీటు పెట్టిరి.

ఖగేంద్రనాథదాస గుప్త అరెస్టు

జల్పాయిరి, అక్టోబర్ 9:—

కాంగ్రెసు యం. యల్. ఏ. ఖగేంద్రనాథదాసుగుప్తగారిని మోహిన్ మోహన్ బకారియగారిని యీవారం విడుదలజేయగా ఇండియా డిఫెన్సురూల్సుకింద తిరిగి అరెస్టుచేసిరి.

సివిలుకోర్టులో నిప్పు

తంగైలు సివిలుకోర్టు నబారట్‌శాఖకు నిన్నరాత్రి నిప్పుపెట్టబడెను. గాని వెంటనే దానిని కనుక్కొని నల్లార్చిరి. నష్టము మిన్నీ కలగలేదు.

భగల్పూరు పరిస్థితులు

భగల్పూరు, అక్టోబరు 8:—

కాంగ్రెసు వర్కర్లు డోమాహా గ్రామానికిపోగా వాళ్లను దొంగలనుకొని గ్రామీయులు కొట్టిరి. చాలామందికి గాయాలు తగిలెను.

భగల్పూరు జెయిలులో జరిగిన తిరుగుబాటు సందర్భంలో 48 మంది ముద్దాయిల విచారణ జరుగుతున్నది. క్రౌను డిఫెన్సుకు ముగ్గురు లాయర్లను బెట్టెను. ఒకముద్దాయి స్వంత ఖర్చుతో లాయర్లను పెట్టుకొనెను.

దక్షిణ భగల్పూరులో సాముదాయిక జరిమానాల వసూళ్లు బాగా జరుగుచున్నవి.

బీహారు రాష్ట్రంలో సాముదాయిక జరిమానా

పాట్నా, అక్టోబరు 10:—

బీహారురాష్ట్రంలో ముజఫర్‌పూర్, దర్భాంగా, సారను, హజరీబాగు, మాంగీరు, సాహాబాదు, సంతాలు సరగణాలు, పలాము జిల్లాలలో కొన్ని గ్రామాలమీద బీహారు ప్రభుత్వంవారు 2 లక్షల 87వేల 840 రూపాయల సాముదాయిక జరిమానాను విధించిరి. జమూయి వాస్తవ్యుడు గిరిధర నారాయణసింగుగారిని పాట్నాలోను, పుణ్యదేవ శర్మ యం. యల్. సి. గారిని దినపూరులోను అరెస్టుచేసినట్లు బీహారు ప్రభుత్వ ప్రకటనలో గలదు.

సంథ్థపూరు సబ్ డివిజనులో అక్టోబరు 7 వరకు 189203-14-9 రూపాయల సాముదాయిక జరిమానా వసూలుచేయబడెను.

వార్ధాలో స్త్రీల అరెస్టు

వార్ధా, అక్టోబరు 10:—

వార్ధాలోను, చుట్టుప్రక్కల గ్రామాలలోను నిన్న ఇండియాడిఫెన్సురూల్సు సెక్షను 56 కింద ఉత్తరువుకు భిన్నంగా ఊరేగింపు జరిపినందుకు దాదాపు 15 మంది స్త్రీలను అరెస్టుచేసిరి.

బజారులో చర్చిలు గారి బొమ్మను తయారుచేసి కొందరు అల్లరిపిల్లలు తగలబెట్టిరి.

రెవిన్యూ ఆఫీసర్లను, పోలీసువారిని చంపి, కొన్నిచోట్ల చిచ్చుపెట్టిన నేరాలకు చాందాపోలీసువారు ముద్దాయిలమీద మూడు ఫిర్యాదులను దాఖలుజేసిరి. స్పెషలుజడ్జి 13 నుంచి విచారణ జరుపును.

నాగపూరులో సోదాలు-విద్యార్థుల అరెస్టు

నాగపూరు, అక్టోబరు 10:—

అక్టోబరు 6 వ తేదీని నర్సుల పరీక్ష జరుగుచుండగా హాలులో ప్రకటించి ప్రశ్నల పత్రములను నాశముజేసిన నేరంమీద నిన్నరాత్రి పట్నంలో చాలా చోట్ల సోదాలు జరిపి అయిదుగురు విద్యార్థులను అరెస్టుచేసిరి. నాగపూరుబజారులో ఆక్షేపణీయమగు ఉపన్యాసంచేస్తున్నందుకు ఒక వార్ధా కాంగ్రెసువర్కరును అరెస్టుచేసిరి.

మహాలబజారుపోస్టాఫీసుకాంపౌండులో ఒక దేశవాళీబాంబును ఒకపోస్టును కనుక్కొనెను. అప్పటికి దానిప్యూజు పూర్తిగా తగలబడలేదు.

బెంగుళూరులో 27 బాలికల అరెస్టు

బెంగుళూరు, అక్టోబరు 10:—

నిన్న బెంగుళూరులో మేజస్ట్రేటు నిషేధపు టుత్తరువును ఉల్లంఘించినందుకు మరి నల్గురు ఆడపిల్లలను అరెస్టుచేసిరి. వీరితో మొత్తం 27 మంది బాలికలను అరెస్టుచేసినట్లు. వీరి నందరిని జెయిలులో రిమాండు నందుంచిరి. (ఆ. ప్రె.)

(స్వకీయవిలేఖరి)

బెంగుళూరు, అక్టోబరు 8:—

గాంధీజయంతి ఉత్సవముల సందర్భమున జరిగిన ఊరేగింపు పర్యవసానముగ నేడు, అక్టోబరు 8 వ తేదీనాడు, బసవనగుడిలో మావల్లి సుశీల, లక్ష్మి అను బాలికలిరువురును, జయంతి వేదవతి, ఆత్మప్రభ అను నిద్దరు బాలికలును అరెస్టుచేయబడి, సెంట్రలు జెయిలులో నుంచబడిరి. మొదటి ఇద్దరు ఎమ్. ఓబళప్ప బ్రదర్సుకు చెందిన రామకృష్ణదాసుగారి కుమార్తెలు (విద్యార్థినులు). వేదవతి, ఆత్మప్రభ బ్రహ్మాశ్రమ ప్రచారకులను శ్రీ జయంతి వెంకటనారాయణగారి నాల్గవ ఐదవ కుమార్తెలు. కమలాదేవి చట్టోపాధ్యాయగారితో కూడ వీరు జెయిలులో కులాసాగాఉన్నారు.

శ్రీ గద్దె రంగయ్యనాయుడు గారి ప్రకటన

మదరాసు, అక్టోబరు 7:—

శ్రీ గద్దె రంగయ్యనాయుడుగారిట్లు ప్రాస్తున్నారు:—

రాజకీయకక్షలు తప్పించుకొనే ఉద్దేశ్యంతో నేను గత జూలైలో కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా నిచ్చానని నా మిత్రులు కొందరి మనస్సులో అపోహయున్నది. అట్టి భావం సరికాదు. నాకు సరియైన ఆరోగ్యం లేకపోయిన కారణమున నేను గత జూలై 17 వ తేదీని చెన్నపట్టణ ఆంధ్ర కాంగ్రెసుసంఘపు సభ్యత్వానికి మాత్రమే రాజీనామా నిచ్చాను గాని పూర్తిగా కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా నివ్వలేదు. అపుడు చెన్నపట్టణ ఆంధ్ర కాంగ్రెసుకార్యవర్గము నా రాజీనామాను అంగీకరించనందున యిప్పటికి నేను ఆసంఘపు అధ్యక్షుడుగానేఉన్నాను. నేను 25 యేండ్లుగా కాంగ్రెసు సభ్యుడై యున్నాను. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీలోను ఏ.ఐ.సి.సి. లోను సభ్యుడనై యుంటిని.

విశ్రాంతికిగాను 2½ నెలలు మదరాసు వదలి వెళ్లియుండి యిపుడు యిచ్చటికి తిరిగి మదరాసు చేరియున్నాను.

గాంధి జయంతి ఉత్సవాలు

—(*)—

స్త్రీలఅరెస్టు-విడుదల

(మా విలేఖరుల వద్దనుండి)

బందరు, అక్టోబరు 9:—

బందరులో గాంధిజయంతి త్యుత్సవములు చేయరాదని 144 సెక్షన్ ప్రయోగించిన సందర్భమున శ్రీమతి ఎర్నేని అమృతమ్మ, ఈలీలావతిగార్లు, మిస్ ఎర్నేని రాధామనోహరమ్మ, కస్తూరిభాయిగార్లు మొన్నటికోజున గెలకలదిండిలో పోలీసువారిచే వదలివేయబడగా వారు నల్గురు తిర్గి నిన్న సాయంకాలము 144 సెక్షన్ ఉల్లంఘించుచూ రహదారి రోడ్లమీద కాంగ్రెసుజండాతో ఊరేగుచు, పాటలుపాడుచూ వెళ్లుచుండగా ఒక పోలీసు హెడ్‌కాన్‌స్టబులు ఆధిపత్యమున నివికుగార్డులు ఆ స్త్రీల ఊరేగింపున ఆపి, వార్ని రాబర్టుసన్ పేటస్టేషన్‌కు తీసుకువెళ్లిరి. గడచినరాత్రి వారందరిని రాబర్టుసన్ పేట పోలీసుస్టేషన్‌లో ఉంచి ఈరోజు ఉదయమే బందరునుండి విజ్ఞ మిన్నాడుకు తీసుకొనిపోయి వారిని వదలివేసిరి.

కడపజిల్లా బోర్డు-స్పెషలాఫీసరు

కడప, అక్టోబరు 9:—

రాజంపేట తాలూకాబోర్డు అధ్యక్షులుగా తొమ్మిది సంవత్సరములు పనిచేసినట్టియు; అనేక సంవత్సరములుగా జిల్లాబోర్డు సభ్యులుగా యుండిన పెనగలూరు గ్రామవాస్తవ్యులైన రావుసాహెబ్ శ్రీ పి. రాఘవరెడ్డిగారిని ప్రభుత్వమువారు నెలకు రు 500/- ఆనరేరియంపై నియమించిరి. వీరు సోమవారమునాడు ఛార్జి పుచ్చుకొందురు.

ధాన్యం లూటీ

బద్వేలుతాలూకా కలసపాడు గ్రామమునకు సమీపముగా ఒక రెండు ఎద్దులబండి నుండి ఆరుమూటల ధాన్యం గత మంగళవారమురాత్రి లూటీ చేయబడినట్లును 11 మందిఅరెస్టుచేయబడినట్లును ఇప్పుడేవార్త వచ్చినది. కడప డిప్యూటీ సూపర్ ఇన్‌పెండెంటుగారు విచారణచేయుటకై వెళ్లుచున్నారు.

రేవల్లెలో అక్రమసంఘ ప్రకటన

అక్టోబరు 10:—నిన్న సాయంత్రము కన్యకాపరమేశ్వరి గ్రంథాలయంవద్ద గాంధి మహాత్ముడు ఉత్తమోత్తముడు అనే విషయమై సభ జరుగునని శ్రీ నారుమంచి సుబ్బారావుగారు (బి. ఎ. బి. ఎల్.) మరికొందరు ప్రకటన గావించి సభను జరిపారు. సభకు శ్రీ సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. యీ సభకు శ్రీ సబ్ మేజిస్ట్రేటుగారు శ్రీ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగారు రిజర్వుతో సహా వచ్చినారు. గాంధిమహాత్ముని లోని ఉత్తమోత్తమమైన సుగుణములను సభలో ఉపన్యసించినారు. ఇదే విషయం మీద మరికొందరు ఉపన్యసించారు. యీ సందర్భంలో పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగారు యీ సభ అక్రమసభగా నిర్ణయించినారు. వెంటనే సభాధ్యక్షులు సభను సమాప్తం గావించినారు. అంతా గృహస్థులు ముఖులైనారు.

గాంధిజయంతులు

ఈ తాలూకాలో చాలా గ్రామములలో గాంధిజయం త్యుత్సవాలు జాతీయజండా ప్రతిష్ఠాపనలు జరిగినట్లుగా తెలియుచున్నది.

ఆదవానిలో వంటకొందరు అరెస్టు

అక్టోబరు 10:—నిన్న శుక్రవారము నాడు 10 మంది యువకులు జాతీయగీతములు బాడుచు వీధివీధి దిరుగుచు ప్రభాకరటాకీ హాలువద్దకు వచ్చుసరికి అరెస్టుగాబడిరి.

అందులో ఇద్దరు 16 సంవత్సరముల లోపుగల బాలురని విడిచిపెట్టిరి. మిగతా 8 ది మందిని ఆదవాని సబుజెయిలునందుంచినారు.

రేవల్లె అరెస్టులు

రేపల్లె, అక్టోబరు 7:—

కాంగ్రెస్. కార్యక్రమములో పాల్‌గొని పనిచేయుచున్న కాంగారి సూరిశాస్త్రి (సీతారామయ్యగారి కుమార్డు)నూ తక్కెళ్లపాలరావు నుంటూరు రామదాసు నుంటూరు చోళదాసుగార్లను లోగడ అరెస్టుగావించి వదలిపెట్టిన శ్రీమతిరవవరపు రాఘవమ్మ, కాజా సౌభాగ్యమ్మగార్లు శ్రీ బొజ్జా వెంకటేశ్వర్లు ఆకురాతి రాఘవయ్యగార్లు అందరు పెద్దబజారునెంట కరపత్రములు పంచుచూ జాతీయకీర్తనలు పాడుచూ వెళ్లుచుండగా అరెస్టుచేయబడిరి.

పేటేరులో శ్రీ ముమ్మలేటి రామకృష్ణయ్యగారిచే జాతీయపతాకం ప్రతిష్ఠించబడెను.

హౌస్ సర్చ

అక్టోబరు 8:—స్థానిక మునిసిపల్ హైస్కూలునకు అగ్గిపెట్టియుండినకేసు విచారణ ప్రాసిక్యూషన్ పక్షపు సాక్ష్యు వాదన నిన్నటిదినము ఇచ్చట డిస్ట్రిక్టు మేజస్ట్రేటుగారి ఎదుట ముగిసినది. ప్రాసిక్యూషన్ పక్షమున 15 మంది సాక్షులు విచారింపబడిరి. కేసు 10 తేదీకి వాయిదా వేయబడినది.

యుద్ధం—మీ భవిష్యత్తు

భవిష్యత్ జీవితంలో ఏనాటి కానాడు బహు మార్పులు కనుపిస్తున్నాయి. అవి ఎవరెవరికి ఎలా వర్తిస్తాయో తెలుసుకోవలసిన అవసరం ప్రతివారికి వుంది.

సంవత్సర ఫలితం సెలవారీగా రు. 2-8-0; 5 సంవత్సరములపు సెలవారీగా రు. 7-8-0; పూర్తి జీవితం. (అనేక హంకములలో) రు. 15-0-0. మరా:-జననతేదీ, టైము లేక జాతకం పంపవలెను. అర్డరుతో పూర్తిసొమ్ము పంపవలెను.

పురుషోత్తమాచారియర్ "రవి జ్యోతిష్ నిలయం" నర్సాపురం, గోదావరిజిల్లా.

గర్భినోల్ (రిజిష్టర్డు)

గర్భాశయ సంబంధమైన జబ్బుల కన్నిటికి శ్రేష్ఠమైన ఔషధము. వేలకొలది డాక్టర్లకును, వ్యాధిగ్రస్థులకును తృప్తిగలిగించినది. ఒకసారి ఉపయోగించినచో దీనిగుణమును తెలుసుకొందురు. కెమిస్టు లందరిపద్ద దొరకును.

విజయ ఫార్మసీ, తిరుచూరు.
VIJAYA PHARMACY, TRICHUR.

గోల్డెన్
మంచి గంధము
దివ్యమైన టాయిలెట్ సబ్బు
శ్రేష్ఠమయిన తైల్ల మంచి గంధపునూనెతోను ప్రత్యేక ద్రవ్యములతోను క్రొత్తవిధముగా తయారుచేయబడినది.

అద్వితీయమైన ఆకారము, వాసనగల సరిక్రొత్త సబ్బు.

బెంగాల్ కెమికల్‌వారి ప్రాడక్టు

మద్రాసు ఏజంట్లు:— యస్. జేశాయిగౌండర్ అండ్ కంపెనీ,
17, సేలంరోడ్, కీల్పాక్, మద్రాసు.

పడుచుదనపు శక్తి

వెన్నెముక
ఆరోగ్యానికి
ధాతుపుష్టికి
మూలకందము.

శుక్ర సంజీవని

జీవితంలో సుఖానికి, విజయానికి సాధకమైనది ధాతుపుష్టి. శరీరమునకు బాధ్యతకు అదే మూలకందము. నిగ్రహశక్తి లేక అవివేకంతో దుర్భ్యాసాలకు అలవాటుపడి యెందరి గృహస్థాశ్రమజీవితంలోని ఆనందాన్ని పొందలేక దీనులై వున్నారు? దేహంలోని నరాలు, ప్రత్యుత్పత్తికరయంత్రాలు చెడి దానివల్ల మనోశక్తి కండరాల శక్తి తగ్గిపోతుంది. జీర్ణకోశము సరిగా పనిచేయదు. దాని ఫలితంగా ఆమ్లము, అజీర్ణము లేక మలబద్ధము, మూత్రవ్యాధి, మత్తు, జ్ఞాపకశక్తి తక్కువగుట, తలదిమ్ము, చికాకు, అలసట, గుండెబలహీనత మొదలైనవి యేర్పడుతవి.

శుక్ర శక్తిని కల్గించును

శుక్రసంజీవన్
వెల రూ. 4/-

అష్టాంగలవణం
వెల రూ. -/8/-

ధాతుపుష్టి తగ్గిపోయినప్పుడు శుక్రసంజీవని అమోఘమైన ఆయుర్వేదచికిత్స. అది ఔషధాహారము త్వరగా గుణమిస్తుంది. అది ఔషధరూపకంగా జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది, నరాలను బలపరుస్తుంది, స్వప్నస్కలనాన్ని ఆపుతుంది. ఆహారరూపకంగా, అది సులభంగా జీర్ణమౌతుంది, (ప్రత్యేకంగా అష్టాంగలవణంతో) క్రొత్త రక్తం పుట్టిస్తుంది, కండరాన్ని బలపరుస్తుంది, గుండె బలపరుస్తుంది, వేయేల, శరీరాన్ని దృఢపర్చి, ధాతుపుష్టిని చేకూరుస్తుంది. ఆరోగ్యంగా నున్నవారు సంసారసౌఖ్యం మూలక్రమంగా అనుభవించటానికి శుక్రసంజీవిని యెక్కువ ఉపకరిస్తుంది.



అధ్యక్ష - డాక్టర్ జోగేశ్‌చంద్రఘోష్, యం. ఏ, ఆయుర్వేదశాస్త్రి, యఫ్. సి. యస్. (లండన్) యం. సి. యస్. (అమెరికా). లోగడ భగల్పూర్ కాలేజీలో రసాయన శాస్త్రోపాధ్యాయుడు.

ఉచితమైన ఔషధనిర్ణయ వివరాలకు వ్రాయండి. కోరిన వారికి క్యాటలాగు పంపుతాము.

సాధనౌషధాలయ-ఢక్కా.

పరిశుద్ధమైన అసలు ఆయుర్వేదౌషధములను తయారుచేయువారు.
ఇండియాలోను విదేశములలోను అంతట బ్రాంచీలు యేజన్సీలు కలవు.
17-ఏ, బ్రాడ్వే, మద్రాసు : లక్కార్ మహల్, మైసూరు.

ఆంధ్ర, దక్షిణమండలములు, నైజాము డొమినియనులకు సోల్ యేజంట్లు:—
శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీస్టోర్సు, రేపల్లె, (గుంటూరుజిల్లా)
ప్రతిచోట యేజంట్లు కావలెను. మరణులకు వ్రాసికొనుడు.

Printed & Published by S. Sarma Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.